


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 111 | మంగళవారం 21 - 04 -2026 | పేజీలు : 12 | వెల-3


### ఎన్డీయే వైఫల్యానికి ఇది నిదర్శనం



### పుట్టినరోజు నాడు కీలకమైన ఫైలుపై సీఎం చంద్రబాబు సంతకం



పుట్టినరోజున సీఎంఆర్ఎఫ్ ఫైలుపై చంద్రబాబు సంతకం

రూ.56.39 కోట్ల నిధుల విడుదలకు ముఖ్యమంత్రి ఆమోదం

7,074 మంది లబ్ధిదారులకు అందనున్న ఆర్థిక సాయం

గత 22 నెలల్లో సీఎం సహాయ నిధి ద్వారా రూ.1298 కోట్లు విడుదల

అన్నా క్యాంటీన్‌లో పేదలతో కలిసి అల్పాహారం చేసిన సీఎం

## దక్షిణ కొరియా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

### అధ్యక్షుడు లీ జె మ్యూంగ్‌తో ప్రధాని మోడీ

భారత్, దక్షిణ కొరియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ మూడు రోజుల పర్యటన కోసం భారత్ వచ్చారు. ఇరు దేశాల మధ్య సోమవారం పలు ఒప్పందాలు కుదిరాయి. అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో ఇది కీలక ముందడుగు



# ఎన్డీఏతోనే అభివృద్ధి సాధ్యం



# ఆప్తమిత్రుడికి జన్మదిన శుభాకాంక్షలు: మోదీ



ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. 'ఆంధ్ర సీఎం, కృషీవలుడు, నాకు మంచి మిత్రుడు... చంద్రబాబుకు నా శుభాకాంక్షలు. ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ప్రజా సేవలో ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నా' అని ప్రధాని పేర్కొన్నారు. సీఎం స్పందిస్తూ...'మీ నాయకత్వంలో ఏపీ వికసిత భారత్ లక్ష్యం దిశగా అడుగులు వేస్తోంది' అని పేర్కొన్నారు.



### ఎంజిఆర్, ఎన్టీఆర్ మంచి మిత్రులు - తమిళనాడు ప్రచారంలో చంద్రబాబు

ఏపీకి, తమిళనాడుకు ఎనలేని అనుబంధం ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తనకున్న రాజకీయ అనుభవంలో ఎంతోమంది నాయకులను చూశానని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రం అరుదైన వ్యక్తి అని ప్రశంసించారు. దేశ గౌరవాన్నిమోదీ నిలబెట్టారని కొనియాడారు. మహిళలకు మోదీ అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పుకొచ్చారు. సోమవారం తమిళనాడులోని ఎన్నికల ప్రచారంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. థల్లి నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి నగేష్ తరపున ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సీఎం తమిళంలో ప్రసంగాన్ని ప్రారంభించారు. తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన వారికి ధన్యవాదాలు చెప్పారు. తన పుట్టినరోజున ఇక్కడకు వచ్చానని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. పుట్టిన రోజున ఇక్కడికి వచ్చానంటే ప్రాధాన్యం అర్థం చేసుకోవాలని అన్నారు. తమిళనాడులో ఈసారి జరిగే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి నాయకులను ప్రజలు గెలిపించాలని కోరారు. తమిళభాషకు ఎంతో ప్రాధాన్యం ఉందని ఉద్ఘాటించారు. మనందరికీ మదరాసు రాజధానిగా పరిపాలన కొనసాగిందని తెలిపారు. తమిళ ప్రజలంటే క్రమశిక్షణ, శ్రమ కలిగిన వారు.. వారి విజయానికి అదే సూత్రమని చెప్పారు. ఎంతోమంది ప్రముఖులు, చరిత్రకారులు తమిళనాడు వారు ఉన్నారని ప్రస్తావించారు. దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ ద్రవిడ భాషలను ప్రోత్సహించారని చెప్పుకొచ్చారు.



# నేను చావను నా కొడకా!

పొద్దున లేస్తే కేసీఆర్ చావాలని అంటరా!

ఈ వెధవలు చావాలని పదేపదే అంటే కేసీఆర్ చస్తాడా?

ఇక్కడి దరిద్రం పోయేదాకా పనిచేస్తూనే ఉంటా

కాంగ్రెస్ హయాంలో కుంభకోణాలు తప్ప.. అభివృద్ధి లేదు

ఓట్లేసే ముందు ఆలోచించండని అప్పుడే చెప్పాను

తప్పు చేశామని ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారు

భూముల ధరలు అప్పుడెలా ఉండేవి? ఇప్పుడెలా ఉన్నాయి?

రైతుబంధుకు రాం రాం..

దళిత బంధుకు జై భీమ్

మూసీ వెంట గరీబోళ్లను ఏడిపిస్తున్నారు

బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైడ్రాను ఎత్తేస్తాం

జగిత్యాల సభలో కేసీఆర్..

బీఆర్ఎస్‌లో చేరిన జీవన్‌రెడ్డి

రాష్ట్రానికి పట్టిన శని పోవడానికే కేసీఆర్‌తో కలిశా: జీవన్‌రెడ్డి

కరీంనగర్, ఆదిలాబాద్, నిర్మల్ ప్రాంతాల్లోనూ జీవన్‌రెడ్డి ప్రభావం

### జగన్ తీరు పాము తన గుడ్లను తానే తిన్నట్లుగా ఉంది



అధికారం, డబ్బుల కోసం జగన్ ఎవరినైనా బలి చేస్తారన్న నిమ్మల

ఆయనకు చెల్లైనా, తల్లైనా, బాబాయ్ అయినా ఒకటే అని విమర్శ

### జర్మనీలో ఘనంగా చంద్రబాబు 76వ పుట్టినరోజు వేడుకలు



# నేను చావను నా కొడకా!

జీవన్‌రెడ్డి గుండె ధైర్యం ఉన్న వ్యక్తి. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు కోసం అందరినీ సైన్యంలా వెంట తీసుకొని బీఆర్‌ఎస్‌లో చేరారు. జీవన్‌రెడ్డి, నేను 40 ఏళ్లుగా స్నేహితులం. చాలాకాలం ఇద్దరం కలిసి పనిచేశాం. తన ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడ్డ ఆయన ఎందరికో ఆదర్శం. జగిత్యాల, పాత కరీంనగర్ జిల్లా వ్యాప్తంగానే కాకుండా.. ఆదిలాబాద్, నిర్మల్ ప్రాంతాల్లోనూ జీవన్‌రెడ్డి ప్రభావం ఉంటుంది. జగిత్యాలను, కరీంనగర్‌ను ఇక్కడివారు చూసుకోవాలి. జీవన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పనిచేయాలి. ఆయన్ను బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నా.

**– కేసీఆర్** "పొద్దున లేస్తే.. కేసీఆర్ చావాలె అంటరు. నువ్వు వెయ్యి జన్మలెత్తినా నేను చావను నా కొడకా! పిల్లి శాపానికి ఉట్టి తెగిపడతదా? ఈ వెధవలు చావాలంటే కేసీఆర్ చస్తడా? నాకు 72 ఏళ్లు వచ్చాయి.. జీవన్‌రెడ్డికి అంతకన్నా ఎక్కువ. మీ దీవెనలు మాకుంటే.. వయోభారం ఉన్నా సరే రాష్ట్రం కోసం పనిచేస్తాం. ఇక్కడి దరిద్రం పోయేవరకు, ఇది మా తెలంగాణ.. మేం గర్వంగా బతుకుతామని అన్నివర్గాల ప్రజలు మంచిగా బతికేదాకా చివరి శ్వాస వరకు పనిచేస్తూ దూసుకుపోదాం. జగిత్యాల యుద్ధం మీ వంతు.. తెలంగాణ యుద్ధం మా వంతు" అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ సీనియర్ నేత టి.జీవన్‌రెడ్డి బీఆర్ఎసలో చేరిన సందర్భంగా జగిత్యాలలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో అన్నీ స్కామ్‌లే తప్ప.. ఎటువంటి అభివృద్ధి లేదని, అన్ని వర్గాలనూ మోసం చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో మిషన్ భగీరథను ఐదేళ్లలో పూర్తిచేసి.. ప్రతి గ్రామానికీ, మారుమూల తండాలు, పల్లెలకు తాగునీరు అందించామని, ఇప్పుడెందుకు నీళ్లు రావడంలేదని ప్రశ్నించారు. "ఏడాదిలోపు 24 గంటలు కరెంటు ఇచ్చినం. ఈ దరిద్రులకు రాజ్యాన్ని అప్పగించే ముందు 20 వేల మెగావాట్ల విద్యుత్‌ను తెచ్చాం. అలాంటిది.. ఇప్పుడేమైంది? ఓట్లేసేటప్పుడు ఆలోచించమని చిలకలకు చెప్పినట్లు చెప్పిన. కొందరు విన్నరు.. కొందరు వినలేదు. ఇప్పుడు తప్పు చేశామని బాధపడుతున్నారు" అని కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ 1.7 శాతం ఓట్ల తేడాతో మాత్రమే ఓటమి పాలైందని కేసీఆర్ అన్నారు. ఏం పరిపాలన చేస్తరో చెయ్యనీ, వాళ్లకు కూడా అవకాశం ఇవ్వాలని తాను మాట్లాడలేదని, బయటకు రాకుండా ఊరుకున్నానని తెలిపారు. ఈ పాలకులు ఎక్కడ చూసినా చిల్లర మాటలు తప్ప.. ఒక్కటైనా గొప్ప స్కీమ్ తెచ్చారా? అని ప్రశ్నించారు. అన్నింటా తెలంగాణను నంబర్‌వన్‌లో నిలిపామని, అలాంటి రాష్ట్రం ఇప్పుడేమైందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణను అన్ని రంగాల్లో వెనకబాటుకు గురిచేశారని, సాగునీటి వనరుల్లేక రైతాంగం బతుకుదెరువు కోసం ఇతర చోట్లకు వలస వెళ్లే పరిస్థితి ఉండేదని, పాలమూరు జిల్లాలోని 90 శాతం యువత ముంబయికి పనుల కోసం వెళ్లేవారని గుర్తు చేశారు. గత పాలకుల వివక్ష కారణంగా అభివృద్ధికి నోచుకోని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి వైపు నడిపించే ఉద్దేశంతోనే తెలంగాణ పార్టీ పెట్టి.. ఉద్యమించి రాష్ట్రాన్ని సాధించుకోగలిగామని తెలిపారు. అసెంబ్లీలో తెలంగాణ పదాన్ని వాడటమే నిషేధించిన పరిస్థితుల్లో.. రాష్ట్రాన్ని సాధించుకోవడమే కాకుండా తొలి పదేళ్లలో దేశంలోనే నంబర్ వన్‌గా నిలుపుకోగలిగామని అన్నారు.

**రైతు బంధుకు రాం రాం..!** "రైతు బంధుకు రాం రాం. దళిత బంధుకు జై భీం. ఒక్కసారి ఇయ్యాల్సిన రైతు బంధును నెలకోసారి ఒక్క ఎకరాకు ఇస్తున్నరంట! యాప్‌లతో యూరియా ఇస్తామంటున్నరు. దీంతో రైతుల కాళ్లలో వాపులొస్తున్నయి. ఇది ప్రభుత్వమా? ఏం రోగమొచ్చింది? కాంగ్రెస్ సిపాయిలు ఏం మాట్లాడింద్రు? ఇవాళ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎందుకు దిగజారిపోయింది? కేసీఆర్ ఉన్నపుడు రియల్ ఎస్టేట్.. భూములకు ఎంత విలువ ఉండేది? హైవే పక్కనుంటే 2, 3 కోట్లు, డాంబర్ రోడ్డుకు పక్కకుంటే ఎకరాకు కోటి. ఇప్పుడు రైతుల భూముల ధరలు పడిపోయినయి. రాష్ట్రంలో ఎవరితో మాట్లాడినా ఇదే బాధ. రైతాంగం అన్నింటికీ గోస పడుతోంది. మక్కలు కొనడం లేదు. బయట కొంటామంటున్నారు.. లోపల అధికారులను మాత్రం కొనొద్దని చెబుతున్నారు. బోనస్ ఇస్తామని బోగస్ మాట. చేనేత కార్మికులను కూడా అవస్థ పెడుతున్నారు. ఉద్యోగులకు 72శాతం పీఆర్సీ ఇచ్చాం. ఇప్పుడు 7శాతమన్నా పీఆర్సీ ఇచ్చారా? రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చే బెనిఫిట్‌లు ఇవ్వడం లేదు. ఆటోడ్రైవర్లు బాధపడుతున్నారు" అని కేసీఆర్ అన్నారు. ఆనాడు కొన్న ట్రాక్టర్లకు ఇప్పుడు డీజిల్ పోసే గతి లేదని విమర్శించారు. అవసరమైతే ఎమ్మెల్యేల జీతాలు ఆపేసి గ్రామపంచాయతీకి డబ్బులివ్వాలని తాను సీఎంగా ఆదేశాలు జారీ చేశాని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో పొద్దున లేస్తే దోపీడీ అని ఆరోపించారు. అందుకే జీవన్‌రెడ్డి కూడా 'కాంగ్రెస్ పోవాలి.. బీఆర్ఎస్ రావాలి' అంటున్నారని తెలిపారు. అన్ని వర్గాల జీవితాలు ఆగమైపోయాయని,. కచ్చితంగా మళ్లీ బీఆర్ఎస్ రావాలని అన్నారు.

**అధికారంలోకి రాగానే హైడ్రాను ఎత్తేస్తాం..** కాంగ్రెస్ ప్రభుత్వం పనికిమాలిన హైడ్రాను తీసుకువచ్చిందని కేసీఆర్ మండిపడ్డారు. ఆ పేరుతో భూములను కబ్జా పెట్టారని ఆరోపించారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, రాగానే హైడ్రాను ఎత్తివేస్తామని, మొదటి సంతకం దానిపైనే చేస్తామని ప్రకటించారు. మూసీ వెంట ఉన్న గరీబోళ్లను కాంగ్రెస్ సర్కారు ఏడిపిస్తోందని మండిపడ్డారు. మూసీ ప్రాజెక్టు అయ్యేది కాదన్నారు. ఎటు చూసినా దోపిడీ, గూండాగిరి, అరాచకత్వంతో కాంగ్రెస్ వెళు తోందని దుయ్యబట్టారు. ప్రజాసంక్షేమం లేదని, ఇరిగేషన్ ప్రాజెక్టులను పండబెట్టారని ధ్వజమెత్తారు. తమ హయంలో కరెంటు మోటార్లకు మీటర్లు పెట్టాలని మోదీ సర్కారు ఒత్తిడి తీసుకువచ్చినా.. మీటర్లు పెట్టలేదని కేసీఆర్ తెలిపారు. రాష్ట్రానికి వచ్చే ఆదాయం రూ.30 వేల కోట్లు వదులుకున్నామని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ఆ రూ.30 వేల కోట్లకు ఆశపడి సంతకం పెట్టివచ్చిందని, త్వరలోనే కరెంటు మోటార్లకు మీటర్లు పెట్టడం ఖాయమని అన్నారు. దానిపై ప్రజలు యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు. గొర్రెలు, చేపల పథకం బంద్ అయిందని, ఇంట్లో ఆడపిల్లలకు మహాలక్ష్మి కింద రూ.2500 ఇస్తామని మోసం చేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఎక్కడ పోయాయని ప్రశ్నించారు.

**జీవన్‌రెడ్డి గుండె ధైర్యం ఉన్న వ్యక్తి..!** "జీవన్‌రెడ్డి గుండె ధైర్యం ఉన్న వ్యక్తి. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు కోసం అందరినీ సైన్యంలా వెంట తీసుకొని బీఆర్‌ఎస్‌లో చేరారు. జీవన్‌రెడ్డి, నేను 40 ఏళ్లుగా స్నేహితులం. చాలాకాలం ఇద్దరం కలిసి పనిచేశాం. తన ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడ్డ ఆయన ఎందరికో ఆదర్శం" అని కేసీఆర్ అన్నారు. జగిత్యాల, పాత కరీంనగర్ జిల్లా వ్యాప్తంగానే కాకుండా.. ఆదిలాబాద్, నిర్మల్ ప్రాంతాల్లోనూ జీవన్‌రెడ్డి ప్రభావం ఉంటుందని తెలిపారు.

జగిత్యాలను, కరీంనగర్‌ను ఇక్కడివారు చూసుకోవాలని, జీవన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పనిచేయాలని ఆకాంక్షించారు. జీవన్‌రెడ్డిని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నానని ప్రకటించారు. ప్రజల మంచిని కోరే ప్రతి ఒక్కరూ ఒక్కటి కావాలని, మళ్లీ తెలంగాణ పునర్నిర్మాణ యజ్ఞం ప్రారంభం కావాలని అన్నారు. జగిత్యాల జైత్రయాత్రనే రాజకీయ పునరేకీకరణ శక్తిగా మారాలని పిలుపునిచ్చారు. జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రానికి పట్టిన శని విరగడయ్యేందుకే తాను కేసీఆర్‌తో కలిశానన్నారు. నాలుగు దశాబ్దాలు కాంగ్రెస్ కోసం పని చేశానని, చివరి 20 నెలలు ఉసురు పోసుకున్నారని మండిపడ్డారు. కేసీఆర్ రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దారని కొనియాడారు. కాంగ్రెస్ ఏ కార్యక్రమం చేపట్టినా విఫలమైందన్నారు. తెలంగాణ పునర్నిర్మాణం కేసీఆర్‌తో సాధ్యమని అన్నారు. ఈ సభకు బీఆర్ఎస్ కీలక నేతలు కేటీఆర్, హరీశ్‌రావు హాజరు కాలేదు. హరీశ్‌రావు ఢిల్లీకి వెళ్లగా, కేటీఆర్ వడదెబ్బ, స్వల్ప అస్వస్థత కారణంగా హాజరు కాలేలేదని తెలుస్తోంది.

# దక్షిణ కొరియా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

అని అన్నారు. భారత్, దక్షిణ కొరియా మధ్య సంబంధాలు కేవలం వాణిజ్యానికి మాత్రమే పరిమితం కాకుండా టెక్నాలజీ, రక్షణ, షిప్ బిల్డింగ్, ఎనర్జీ వంటి విభిన్న రంగాల్లో విస్తరిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. చిప్స్ నుంచి షిప్స్ వరకు, ట్యాలెంట్ నుంచి టెక్నాలజీ వరకు, ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి ఎనర్జీ వరకు.. ఇలా వివిధ రంగాల్లోని అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం చేసుకుంటున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సుమారు 27 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్యాన్ని 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ప్రధాని తెలిపారు. ఈ సమావేశంలో పలు కీలక ఒప్పందాలు కూడా కుదిరాయి. ముఖ్యంగా పారిశ్రామిక రంగం, టెక్నాలజీ, ఎనర్జీ, క్రిటికల్ మినరల్స్ వంటి రంగాల్లో పరస్పరం సహకరించుకునేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి. అలాగే ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం రెండు దేశాలు కలిసి పనిచేస్తాయని మోదీ తెలిపారు.

# ఎన్డీఏతోనే అభివృద్ధి సాధ్యం

ద్రవిడ యూనివర్సిటీని ప్రారంభించారని ప్రస్తావించారు. ఎన్డీఏ కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు భావిస్తున్నారని అన్నారఎన్డీఏతోనే అభివృద్ధి సాధ్యం

ద్రవిడ యూనివర్సిటీని ప్రారంభించారని ప్రస్తావించారు. ఎన్డీఏ కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ఎన్టీఆర్ కూడా తమిళనాడులోనే జీవించారని.. తనకు పెళ్లి జరిగింది కూడా తమిళనాడులోనేనని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.ఎన్టీఆర్, ఎంజీఆర్‌లు చాలా దగ్గరి స్నేహితులని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. వారిద్దరూ కలిసి తమిళనాడుకు నీళ్లు తీసుకురావడానికి తెలుగు గంగ ప్రారంభించారని గుర్తుచేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తమిళనాడులోని కోయంబత్తూరులో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల తరఫున ప్రచారం నిర్వహించారు. నదుల అనుసంధానంతో దేశానికి నీటి భద్రత వస్తుంది. భవిష్యత్తులో అన్నీ కుదిరితే గోదావరి- కృష్ణ- కావేరి నదులు అనుసంధానం కావాలి. ప్రధాని నరేంద్ర మోదీ ద్వారానే ఇది సాధ్యమవుతుంది. తమిళుల ప్రయోజనాలు పట్టని పార్టీలు మనకొద్దు. తమిళనాడు అభివృద్ధి, దేశ ప్రగతి కోరుకునేది.. ఎన్డీయే మాత్రమే అని చంద్రబాబు అన్నారు.ა. ఎన్టీఆర్ కూడా తమిళనాడులోనే జీవించారని.. తనకు పెళ్లి జరిగింది కూడా తమిళనాడులోనేనని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.ఎన్టీఆర్, ఎంజీఆర్‌లు చాలా దగ్గరి స్నేహితులని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. వారిద్దరూ కలిసి తమిళనాడుకు నీళ్లు తీసుకురావడానికి తెలుగు గంగ ప్రారంభించారని గుర్తుచేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తమిళనాడులోని కోయంబత్తూరులో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల తరఫున ప్రచారం నిర్వహించారు. నదుల అనుసంధానంతో దేశానికి నీటి భద్రత వస్తుంది. భవిష్యత్తులో అన్నీ కుదిరితే గోదావరి- కృష్ణ- కావేరి నదులు అనుసంధానం కావాలి. ప్రధాని నరేంద్ర మోదీ ద్వారానే ఇది సాధ్యమవుతుంది. తమిళుల ప్రయోజనాలు పట్టని పార్టీలు మనకొద్దు. తమిళనాడు అభివృద్ధి, దేశ ప్రగతి కోరుకునేది.. ఎన్డీయే మాత్రమే అని చంద్రబాబు అన్నారు.

## జగన్ తీరు పాము తన గుడ్లను తానే తిన్నట్లుగా ఉంది: నిమ్మల రామానాయుడు

వైసీపీ అధినేత జగన్ పై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అమరావతిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. జగన్ తీరు 'పాము తన గుడ్లను తానే తిన్నట్లు'గా ఉందని అభివర్ణించారు. జగన్ కు అధికార దాహం, ధన దాహం ఎక్కువని... వాటి కోసం కోసం జగన్ ఎవరినైనా బలి చేస్తారని, ఆయనకు తల్లైనా, చెల్లైనా, బాబాయ్ అయినా ఒకటేనని ఎద్దేవా చేశారు. జగన్ నడిపిస్తున్నది క్రిమినల్ రాజకీయాలని, వైసీపీ కార్యకర్తలు ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించాలని హితవు పలికారు.ఇటీవల జరిగిన వైసీపీ కార్యకర్త పెద్ద దస్తగిరి హత్యపై మంత్రి స్పందిస్తూ.. ఇది జగన్ స్వార్థానికి పరాకాష్ఠ అని ఆరోపించారు. జగన్ సన్నిహితుడు నిత్యానంద రెడ్డి ఈ హత్యకు పాల్పడటం వెనుక తాడేపల్లి ప్యాలెస్ అనుబంధమే కారణమని పేర్కొన్నారు. హింసా రాజకీయాలు చేసేవారికి ఆంధ్రప్రదేశ్‌లో చోటు లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర శ్రేయస్సు కోరి ప్రజలు వైసీపీని రాజకీయంగా దూరం పెట్టాలని మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు.

# వచ్చే ఎన్నికల్లో నువ్వో నేనో

రెండు విడుతల్లో కలిపి రూ.5,700 కోట్లు జమ చేశామని, ఇంకో రూ.3,300 కోట్లు జమ చేస్తామని చెప్పారు. వ్యవసాయం దండగ కాదు.. పండగ చేయాలనే గొప్ప సంకల్పం తీసుకున్నామన్నారు. రైతులు పండించిన సన్న వడ్లను 3.15 కోట్ల మంది పేదలకు సన్న బియ్యంగా అందిస్తున్నామన్నారు. "స్వాతంత్రం వచ్చిన నాటి నుండి గొప్పలు చెప్పుకునేవాళ్లు పేదవాళ్లకు సన్నబియ్యం ఇయ్యాలనే ఆలోచన చేసిన్రా!? గడీల్లో ఉండి బిర్యానీలు తినుకుంటూ దొడ్డు బియ్యం ఇచ్చారు. ఆనాడుసమ్మక్క సారలమ్మ సాక్షిగా నేను, ఆదిలాబాద్‌లో భట్టి విక్రమార్క చేసిన పాదయాత్రల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం.. ఏడాది తిరిగేలోగా రైతు రుణమాఫీ చేశాం. దేశానికే ఆదర్శంగా నిలబడ్డాం" అని వ్యాఖ్యానించారు.

**ప్రజా పాలన పోవాల్నా..**

"పేదల కళ్లలో ఆనందం చూస్తున్నందుకు ప్రజా పాలన పోవాల్నా!? ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఇచ్చినందుకు పోవాల్నా..? తెలంగాణ ఉద్యమంలో సమిధలైన శ్రీకాంతచారి, కిష్టయ్య ఆలోచనలతో ఏడాదిలోనే 70 వేల ఉద్యోగాలు ఇచ్చినందుకు పోవాల్నా.. సన్న బియ్యం ఇస్తునందుకు పోవాల్నా!? 200 యునిట్ల ఉచిత కరెంట్ ఇస్తున్నందుకు పోవాల్నా? రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినందుకు పోవాల్నా, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నందుకు పోవాల్నా!? బ్యాంకు లింకేజీ రుణాలు ఇస్తూ కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేయాలనుకుంటున్నందుకు పోవాల్నా, వేములవాడ, బాసర సరస్వతి, కాళేశ్వరం క్షేత్రం, భద్రాచలం రాముల వారి గుడిని అభివృద్ధి చేస్తున్నందుకు పోవాల్నా!?" అంటూ సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. డబుల్ బెడ్‌రూం ఇస్తామని డబ్బా ఇళ్లు ఇచ్చాడని కేసీఆర్‌పై ధ్వజమెత్తారు. ఆనాడు బతుకమ్మ పేరిట ఇచ్చిన చీరెలను పొలాలకు కట్టుకున్నారని, నేడు సీతక్క నేతృత్వంలో ఇచ్చిన చీరలతో ఆడపడుచులు పాలపిట్టల్లా కనిపిస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రజల ఆశీర్వాదం ఉంటే ఎంత మందినైనా తొక్కుకుంటూపోతామని వ్యాఖ్యానించారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో 15 ఎంపీ సీట్లు గెలిచి రాహుల్‌ను ప్రధాన మంత్రిని చేసుకుందామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా.. ప్రతిపక్షాలను వంద కిలో మీటర్ల గొయ్యి తీసి పాతిపెడదామని అన్నారు. "ఎంపీ ఎన్నికల్లో, సర్పంచ్ ఎన్నికల్లో, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కేసీఆర్‌ను ఓడించాం. వచ్చేసారి కూడా జెండా ఎగరేస్తాం" అని స్పష్టం చేశారు. 2024 నుంచి 2034 వరకు ప్రజా పాలన ఉంటుందని, నాడు వైఎస్సార్-డీఎస్‌ల మాదిరిగా ప్రస్తుతం తాను, మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకొస్తామని ధీమా వ్యక్తం చేశారు. 'ఔర్ ఏక్ బార్.. కాంగ్రెస్ సర్కార్' అంటూ బహిరంగ సభకు హాజరైన కార్యకర్తలతో నినాదాలు చేయించారు.

**శత్రువు పంచన చేరతావా!?** ఒక్క ఏడాది పదవి లేకపోతే కాంగ్రెస్ కార్యకర్తల గుండెల మీద తన్ని శత్రువు పంచన చేరతావా!?

అంటూ మాజీ మంత్రి జీవన్ రెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆయనకు పెద్ద మనిషి అని పిలిపించుకునే అర్హతా ఉందా!? అని ప్రశ్నించారు. "కాంగ్రెస్ పార్టీ ఏం తక్కువ చేసింది!? 14 సార్లు బీఫాం ఇచ్చింది. 11 సార్లు ఎమ్మెల్యే, ఒక్కోసారి ఎంపీ, ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చి గెలిపించుకుంది. 40 ఏళ్లు నీ కోసం, నీ కుటుంబం కోసం కార్యకర్తలు వెన్నుగా నిలిచారు. లక్షలాది మంది కార్యకర్తలు రక్తాన్ని చెమటగా మార్చడం వల్ల మువ్వన్నెల జెండా ఎగిరింది. నీ నెత్తిమీద దరిద్రం ఉండి ఓడిపోతే.. ప్రజాపాలన పోవాల్నా!? వెనక్కి వెళ్లి పుట్టు పూర్వోత్తరాలు తవ్వితే నీ నిజ స్వరూపం తెలుస్తుంది. ఇందుకు మంత్రి తుమ్మల సజీవ సాక్ష్యం.

ఆనాడు అన్నగారు ఎన్టీఆర్ భుజం తట్టి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి.. ఎక్సైజ్ శాఖ మంత్రిని చేస్తే నాదెండ్ల భాస్కర్ రావుతో జత కట్టి ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచావు" అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నీకు సిగ్గు శరం ఉందా.. అని విమర్శించారు. కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్‌రావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,

పొన్నం ప్రభాకర్‌గౌడ్, సీతక్క, వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జర్మనీలో ఘనంగా చంద్రబాబు 76వ పుట్టినరోజు వేడుకలు

**జర్మనీలోని పలు నగరాల్లో ఘనంగా చంద్రబాబు 76వ జన్మదిన వేడుకలు**

**కేక్ కట్ చేసి, చంద్రబాబు రాజకీయ ప్రస్థానంపై వీడియో ప్రదర్శన**

**అమరావతికి చట్టబద్ధత తేవడంలో చంద్రబాబు కృషిని కొనియాడిన వక్తలు**

**చంద్రబాబుపై రాసిన పుస్తకానికి జర్మన్, ఫ్రెంచ్ అనువాద ప్రతుల పంపిణీ**

**ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి భారీగా హాజరైన ప్రవాస భారతీయులు**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు 76వ పుట్టినరోజు వేడుకలను జర్మనీలో నివసిస్తున్న ప్రవాసాంధ్రులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఫ్రాంక్‌ఫర్ట్, హాంబర్గ్, మాన్‌హైమ్ నగరాల్లో స్థానిక తెలుగు సంఘాలు, ఎన్ఆర్ఐ టీడీపీ జర్మనీ విభాగం సంయుక్తంగా ఈ కార్యక్రమాలను చేపట్టాయి. ఈ వేడుకల్లో ప్రవాస తెలుగువారు పెద్ద సంఖ్యలో కుటుంబాలతో సహా పాల్గొని, తమ అభిమాన నాయకుడిపై ఉన్న ప్రేమను చాటుకున్నారు.హాంబర్గ్‌లో జరిగిన కార్యక్రమం మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతాలాపన, జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది. అనంతరం, చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. ఆయన నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన ప్రత్యేక వీడియోను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాలను ఎన్ఆర్ఐ టీడీపీ జర్మనీ ప్రతినిధులు పవన్ కుర్రా, శ్రీకాంత్ కుడితిపూడి, సుమంత్ కొర్రపాటి, టిట్టు మద్దిపట్ల సమన్వయం చేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, చంద్రబాబు నాయకత్వ పటిమను, దార్శనికతను కొనియాడారు. ముఖ్యంగా, అమరావతిని ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా గుర్తించేలా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్టం తీసుకురావడంలో చంద్రబాబు పోషించిన కీలక పాత్రను గుర్తుచేశారు. జాతీయ స్థాయిలో ఆయనకున్న విశ్వసనీయత వల్లే వైసీపీ మినహా అన్ని పార్టీలు ఏకగ్రీవంగా బిల్లుకు మద్దతిచ్చాయని అన్నారు. ఈ చారిత్రక ఘట్టానికి సహకరించిన ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.చంద్రబాబు తన పాలనతో అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచారని, ఐటీ రంగ విస్తరణ, పెట్టుబడుల ఆకర్షణలో ఆయనకు సాటిలేరని ప్రశంసించారు. సంక్షోభాన్ని సైతం అవకాశంగా మలుచుకుంటూ, నవ్యాంధ్రప్రదేశ్‌ను శిథిలాల నుంచి శిఖరాల వైపు నడిపిస్తున్నారని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ వేడుకల్లో భాగంగా, సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ ప్రసాద్ రచించిన "చంద్రబాబు నాయుడు ౪.0" పుస్తకం జర్మన్, ఫ్రెంచ్ అనువాద ప్రతులను పంపిణీ చేశారు. ఈ పుస్తకాలను జర్మనీలోని ప్రధాన గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తున్నట్లు టిట్టు మద్దిపట్ల, శివశంకర్ లింగం తెలిపార 76వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా బెలూన్లు ఎగురవేసి పండుగ వాతావరణంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో హాంబర్గ్, బ్రౌన్‌చ్‌వైగ్, హిల్డిస్‌హైం, బ్రెమెన్ నగరాల నుంచి టీడీపీ ప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం చివరగా తెలుగు సంప్రదాయ రుచులతో కూడిన విందు భోజనం ఏర్పాటు చేశారు.

## కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్న సిఎం

ఘనస్వాగతం పలికారు. రేవంత్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఆలయ ప్రాంగణంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన భూమి పూజ చేశారు. భక్తుల సౌకర్యార్థం కాళేశ్వరం క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వం సూచనప్రాయంగా వెల్లడించింది. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ తిదితరులు పాల్గొన్నారు.

ఆలయ దర్శనం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా మేడిగడ్డ బ్యారేజ్ వద్దకు చేరుకున్నారు. గత కొంతకాలంగా వివాదాస్పదంగా మారిన మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటు, ప్రస్తుత స్థితిగతులు , పునరుద్ధరణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బ్యారేజ్ మరమ్మత్తులు ఎంతవరకు వచ్చాయి, వర్షాకాలం లోపు చేపట్టాల్సిన రక్షణ చర్యల గురించి ఇంజనీరింగ్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై గత ప్రభుత్వంపై విమర్శలు చేసిన నేపథ్యంలో, స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డను సందర్శించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రాజెక్టు భద్రత , భవిష్యత్తు కార్యాచరణపై ఈ పర్యటన ద్వారా ఆయన అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు. సీఎం పర్యటన దృష్ట్యా పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు , ఉన్నతాధికారులు ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట ఉన్నారు.

## అమెరికాను నమ్మలేం.. రెండో విడత చర్చలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు: ఇరాన్

అమెరికాతో జరగాల్సిన తదుపరి దశ చర్చల్లో పాల్గొనడంపై ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఇరాన్ సోమవారం స్పష్టం చేసింది. వాషింగ్టన్ నుంచి వైరుధ్యపూరిత చర్యలు ఎదురవుతున్నాయని, ఈ నేపథ్యంలోనే ఈ వైఖరి తీసుకున్నట్లు తెలిపింది.టెహ్రాన్‌లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘేయి ఈ విషయాలు వెల్లడించారు. "తదుపరి చర్చల గురించి మేము ఇంకా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదు" అని ఆయన స్పష్టంగా చెప్పారు. దౌత్య మార్గాన్ని అనుసరిస్తున్నామని చెబుతూనే అమెరికా ద్వంద్వ వైఖరితో వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు.కాల్పుల విరమణ ఒప్పందం ప్రారంభం నుంచే అమెరికా నుంచి తమకు వ్యతిరేకత, ఫిర్యాదులు ఎదురయ్యాయని బాఘేయి పేర్కొన్నారు. తాజాగా ఆదివారం రాత్రి హర్మూజ్ జలసంధిలో ఇరాన్ వాణిజ్య నౌకపై అమెరికా దాడి చేసిందని, ఇది కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని, దురాక్రమణ చర్య అని ఆరోపించారు. అయితే, అమెరికా దిగ్బంధనాన్ని తప్పించుకోవడానికి ప్రయత్నించిన ఇరాన్ కార్గో షిప్‌ను అడ్డగించి, స్వాధీనం చేసుకున్నామని ఆదివారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికా చర్యల్లోని ఈ అస్థిరత, చర్చల ప్రక్రియపై తమకున్న అపనమ్మకాన్ని మరింత పెంచుతోందని బాఘేయి అన్నారు. గతంలో అమెరికా రెండుసార్లు దౌత్యానికి ద్రోహం చేసిందని, తమ సార్వభౌమత్వంపై దాడి చేసిందని గుర్తుచేశారు. ఈ అనుభవాలను విస్మరించలేమని, జాతీయ ప్రయోజనాలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతే భవిష్యత్ మార్గంపై నిర్ణయం తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# చంద్రన్న పేదల పాలిట దేవుడు





## చంద్రబాబు పుట్టింది పేద ప్రజల కోసం

## కురువ కార్పరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప

**నంది పత్రిక ఆదోని ప్రతినిధి** చంద్రబాబు పుట్టింది ప్రజల కోసం, నాడు ఎగతాళి నేడు చరిత్ర సృష్టికర్త, కోట్లాది తెలుగు యువతకు మార్గదర్శి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప అన్నారు ఆయన మాట్లాడుతూ ఈరోజు గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి 76వ జన్మదిన వేడుకలను కర్నూలు జిల్లా ఆదోని మండలం పెద్ద హరివాడం పరిధిలో జి రామ్ జి ఉపాధి హామీ కూలీలతో జరుపుకున్నారు.కలియుగ దేవుడు శ్రీ తిరుపతి తిరుమల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి లో దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టిన ఘనత చంద్రన్నకే దక్కుతుంది, అంతేకాదు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఐ మరియు టెక్నాలజీ కి రూప కల్పన తెచ్చిందే మన చంద్రన్న, 2014లో రాష్ట్ర ఉండిపోయిన తర్వాత దిక్కు తోచని పరిస్థితిలో ఆంధ్ర రాష్ట్రం ఉండేది అలాంటి పరిస్థితిలో ఆంధ్ర రాష్ట్రం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత రాజధానిగా అమరావతి అని పేరు పెట్టి రాజధాని నీ గుర్తించారు, ఈరోజు కేంద్రంలో కూడా ఆంధ్ర రాష్ట్రానికి అమరావతి రాజధాని అని గెజిట్ విడుదల చేసినారు, ఈ వయసులో ఆంధ్ర ప్రజల కోసం ఎంత కష్టపడి పని చేస్తున్నారు ప్రజలు అర్థం చేసుకోవాలా, అంతేకాదు వచ్చే 20 సంవత్సరములు ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి ఇంట్లో ఒక ఉద్యోగం ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త ఉండేలా ప్రయత్నిస్తున్నారు,

ఆంధ్ర రాష్ట్ర ప్రజల కోసం మంచి జరుగుతుందంటే ఎంత కష్టమైన సాధించగల సత్తా మన చంద్రన్నకు మాత్రమే సాధ్యం, ఇలా చెప్పుకుంటూ పోతే జీవితమే సరిపోదు ఈరోజు జి రామ్ జి ఉపాధి హామీ కూలీలతో జన్మదిన వేడుకలను జరుగుకుంటున్నామంటే చంద్రన్న పేదల మీద ఎంత విశ్వాసనీయంగా నిబద్ధతతో పనిచేస్తున్నాడు అనేది ఇది ఒక నిదర్శనం, అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప గారు హర్షం వ్యక్తం చేసినారు, ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఉమ్మి సలీం గారు మరియు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆదోనిలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

## మారుతి నాయుడు ఆధ్వర్యంలో




**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి 76వ జన్మదినం సందర్భంగా మారుతి నాయుడు ఆధ్వర్యంలో ఆదోని పట్టణంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఆదోని టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు అన్నగారి సూచనల మేరకు, పట్టణంలోని శ్రీనివాస్ భవన్ సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ వద్ద, అన్న క్యాంటీన్ సిబ్బందితో కలిసి యువ నాయకులు భూపాల్ చౌదరి గారు మరియు మారుతీ నాయుడు గారు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రివర్యులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నారా భువనేశ్వరి అమ్మ గారి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 269 అన్నా క్యాంటీన్లలో నిర్వహిస్తున్న ఉచిత భోజన కార్యక్రమంలో భాగంగా, ఆదోని అన్న క్యాంటీన్‌కు విచ్చేసిన ప్రజలకు భోజనాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వాల్మీకి తిమ్మప్ప శివప్ప గారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప గారు, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆరేకల్ రామకృష్ణ గారు తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ భర్త వెంకటేష్ గారు, సిద్ధ మధిర వీరేష్ గోపి గారు, శివన్న అలాగే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భూపాల్ చౌదరి మరియు మారుతి నాయుడు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు 76 ఏళ్ల వయసు ఉన్నప్పటికీ 26 ఏళ్ల వయసులో ఉన్న కుర్రాడిలా నిరంతరం రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని కొనియాడారు.




# రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి

## బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుదస్తగిరి నాయుడు



**నంది పత్రిక ఆదో ని ప్రతినిధి** సోమవారం హోటల్ భీమస్ హాల్ నందు ఆదోని డివిజన్ బీ.సీ. ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశం నందు బీ.సీ. నాయకులు మాట్లాడుతూ 1.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెనుకబడిన కులాల సంఖ్య దాదాపు 139 కులాల మేరకు ఉన్నాయి. రాష్ట్ర జనాభాలో దాదాపు 50 నుంచి 60 శాతం వరకు బీ.సీ.లు ఉన్నారు. వర్గీకరణలో భాగంగా సామాజిక న్యాయం కావాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం విషయంలో బీ.సీ.లకు కేటాయించిన స్థానాల్లో ఇప్పటివరకు కేవలం ఎనిమిది నుండి పది కులాల వారు మాత్రమే, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి,జడ్పిటిసి చైర్మన్,మరియు మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ పదవులను అనుభవిస్తున్నారు. రాజ్యాంగం యొక్క మౌలిక సూత్రము అన్ని వర్గాల కులాల వారికి సమాన అవకాశాలు సమానంగా చూడడమే.. కాబట్టి పైన తెలుపబడినటువంటి లక్ష్యం నెరవేరాలంటే విద్య ఉద్యోగ అవకాశాలలో వర్గీకరణ చేసినట్లుగా స్థానిక సంస్థలలో కూడా అన్ని కులాల కు ప్రాతినిధ్యం కల్పించ డానికి బీ.సీ.కులాల వర్గీకరణ చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అమలు పరచాల్సిందిగా డిమాండ్ చేయడమైనది. 2. ఆంధ్రప్రదేశ్ లో బీ.సీ.ల జనాభా 50 నుంచి 60 శాతం ఉన్నది కాబట్టి స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల కోటగా అమలుపరచాల్సిందిగామావిన్నపము. 3. స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వము ఖర్చు చేసే వ్యయంలో 20 శాతం నిధులు స్థానిక సంస్థలకు కేటాయించి వ్యయం చేసే అధికారాలు బాధ్యతలు అప్పగించాల్సిందిగా మా మనవి. ఈ సమావేశంలో ఆదోని తాలూకా అధ్యక్షులు మరియాని చెన్న బసప్ప,ఐ మరియు ఆదోని డివిజన్ వైస్ ప్రెసిడెంట్ కత్తిహనుమంతరావు, డివిజన్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పి షేక్ శావ లి, పట్టణ జాయింట్ సెక్రెటరీ ఆర్ రామకృష్ణ, పగడాల కోదండ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాల కింద రెవెన్యూ శాఖ లో 8 మందికి ఆఫీసు సబార్డినేట్, ఒక్కరికి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు

## నియామక ఉత్తర్వులు అందజేసిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

### అభ్యర్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన కలెక్టర్




**కర్నూలు, నంది పత్రిక బ్యూరో....**కారుణ్య నియామకాల కింద రెవెన్యూ శాఖ లో 8 మందికి ఆఫీసు సబార్డినేట్, ఒక్కరికి జూనియర్ అసిస్టెంట్ లుగా ఉద్యోగాలు ఇస్తూ జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు అందచేశారు..సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు కలెక్టర్ నియామక ఉత్తర్వులను అందచేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ అభ్యర్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు..ఇది మంచి అవకాశం అని, ఉద్యోగాలు పొందిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగాలు పొందిన వారంతా మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులుగా ఎదిగే అవకాశం ఉందని, ఇప్పటినుంచే అన్ని అంశాలను నేర్చుకుని, కెరీర్ ను డెవలప్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.. జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ, చొరవ చూపడం వల్ల తమకు ఉద్యోగ నియామకం జరిగిందని అభ్యర్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.. కార్యక్రమంలో లో ఇన్చార్జి డిఆర్ఓ చిరంజీవి, సంబంధిత సెక్షన్ సిబ్బంది, అభ్యర్థులు పాల్గొన్నారు..

# అగ్ని ప్రమాదాల నివారణకు అవగాహన అవసరం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి.

**కర్నూలు, నంది పత్రిక బ్యూరో....**అగ్ని ప్రమాదాల నివారణకు అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు.అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించిన కార్యక్రమాలలో భాగంగా చివరి రోజు సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియం కారిడార్‌లో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అగ్నిమాపక పరికరాల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 14 నుండి 20 వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా జిల్లాలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. "సేఫ్ స్కూల్, సేఫ్ హాస్పిటల్ & ఫైర్ సేఫ్టీ సొసైటీ టుగెదర్ ఫర్ ఫైర్ ప్రివెన్షన్" అనే ప్రధాన థీమ్‌తో ఈ కార్యక్రమాలు నిర్వహించి, అన్ని వర్గాల ప్రజల్లో అగ్ని భద్రతపై అవగాహన కల్పించామన్నారు. అగ్ని ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అపార్ట్మెంట్ లలో, కార్యాలయాల్లో తప్పనిసరిగా అగ్నిమాపక పరికరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రమాదం సంభవించిన వెంటనే అగ్నిమాపక శాఖ అత్యవసర సేవ నంబర్ 101 కు సమాచారం అందించడం ద్వారా వేగవంతమైన సహాయం పొందవచ్చని కలెక్టర్ సూచించారు. సమయస్ఫూర్తి, అప్రమత్తత తో ప్రాణ, ఆస్తి నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపారు. జిల్లా అగ్నిమాపక అధికారి అవినాష్ జయ సింహ మాట్లాడుతూ... ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించిన అగ్నిమాపక వారోత్సవాల్లో ప్రజల్లో అగ్నిభద్రతపై అవగాహన కల్పిస్తూ, బాధ్యతాయుత ప్రవర్తన, ముందస్తు జాగ్రత్తల గురించి వివరించామన్నారు.. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య సముదాయాలు, పరిశ్రమలు మరియు నివాస ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించామని తెలిపారు. అనంతరం అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా అగ్నిప్రమాదాల నివారణ, తీసుకోవలసిన చర్యలు, జాగ్రత్తలకు సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (ఇంచార్జి) చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, ఏ.డి.ఎఫ్.వో చిన్న బజారి, లీడింగ్ ఫైర్ మ్యాన్ రంగస్వామి, వెంకటరాముడు, కార్యాలయ సిబ్బంది మల్లికార్జున, రామాంజనేయులు, నాగేశ్వరరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## 26 వ వార్డు విఠల్ నగర్ సవరమ్మ గుడి నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**కల్లూరు నంది పత్రిక....** ఘనంగా కల్లూరు మండలం 26 వ వార్డు విఠల్ నగర్ సవరమ్మ గుడి నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, పార్వతమ్మ హాజరయ్యారు.అనంతరం మజ్జిగ పంపిణీ కేంద్రం కార్యక్రమమును ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంబించి పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ , మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.




# అపర చాణిక్యుడు చంద్రబాబు 76వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్న కల్లూరు మండల తెలుగు తమ్ముళ్లు



**కల్లూరు నంది పత్రిక...** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదిన వేడుకలను కల్లూరు మండల మాజీ ఎంపీపీ మాదే ఆధ్వర్యంలో పార్టీ మండల నాయకులు స్థానిక నగరంలో బిర్లా కాంపౌండ్ ఆవరణ నందు +వీ= ఆఫీస్ లో మండల నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కే దేవేందర్ రెడ్డి ,పందిపాడు శేఖర్ చౌదరి, పెద్దపాడు ధనుంజయ, కొంగనపాడు వినోద్, నెరవాడ జాఫర్, దామోదరం అయ్యా స్వామి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. కేకులు కట్ చేసి తర్వాత స్వీట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు.అనంతరం కేక ని కట్ చేసి ఒకరికొకడు పంచుకున్నారు .అనంతరం నాయకులు నారా చంద్రబాబు నాయుడు రానున్న రోజుల్లో మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంకిస్తూ ఆ భగవంతుడు వారికి సంపూర్ణ ఆరోగ్యాన్నిచ్చి ప్రజా సేవ లో ప్రజలకు మరిన్ని సేవలను అందించే భాగ్యం కల్పించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. చంద్రబాబు నాయుడు అతి చిన్న వయసులోనే శాసనసభ్యులుగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా దీర్ఘకాలము కొనసాగడమే కాక బాధ్యతలు చేపట్టి నది మొదలుకొని ఎన్నో వినూతనమైన కార్యక్రమాలకు నాంది పలికి, ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుపరచిన మహానీయుడు నారా చంద్రబాబు నాయుడు ని, ఎన్టీ రామారావు అనంతరం పార్టీ బాధ్యతలు చేపట్టి పార్టీలో పనిచేసిన కార్యకర్తలకు నాయకులకు తగిన విధంగా గుర్తింపునిస్తూ వారిని ప్రోత్సహించడం తిరిగింది అన్నారు.



# దర్శనానికై పుణ్యక్షేత్రానికి వచ్చి..



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 20:** దైవ దర్శనానికి అని సుదూర ప్రాంతం నుండి ఓ మహిళ వచ్చింది. అంతలోనే అదృశ్యం అయిపోయి మరుసటి రోజు శ వమై కనిపించిన సంఘటన బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి పూర్వాపరాలు ఈ విధంగా ఉన్నాయి. ప్రొద్దుటూరు తాలూకా ఖాదరాబాద్ గ్రామానికి చెందిన జింకల లక్ష్మీదేవి(62) ఆమెతోపాటు ఆమె కూతురు అరుణ, మనవరాలు శ్రీ విద్య తో కలిసి ఒక ఆటోలో ప్రొద్దుటూరు నుండి మండల పరిధిలో ఉన్న ఓంకార పుణ్యక్షేత్రానికి ఆదివారం దర్శనం నిమిత్తమై వచ్చారు. గతంలో మూడుసార్లు పుణ్యక్షేత్రానికి వచ్చి దర్శనం చేసుకొని వెళ్ళామని బంధువులు అంటున్నారు. ఈ కోవలోనే పుణ్యక్షేత్రంలో దర్శనం చేసుకున్న తర్వాత కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో భోజనం చేశారు. భోజనం చేసిన తర్వాత లక్ష్మీదేవి మినహాయించి ఆటోలో అరుణ లక్ష్మీదేవి కూర్చున్నారు. లక్ష్మీదేవి ఎంతకు రాకపోవడంతో చూసి రమ్మని అరుణ శ్రీవిద్యను పంపడం జరిగింది. శ్రీవిద్య అక్కడికి వెళ్లి చూసేసరికి లక్ష్మీదేవి కనిపించలేదు. వెంటనే అందరూ కలిసి దేవాలయ పరిసర ప్రాంతాలంతా గాలించారు. అయినప్పటికీ ఆమె ఆచూకీ కాన రాలేదు. ఓంకారం బ్రిడ్జి వద్ద లక్ష్మీదేవి తిరుగుతూ ఉండగా, అక్కడే ఉన్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ హైమావతి ఈ విషయాన్ని గుర్తించింది. ఎక్కడికి వెళ్లాలమ్మ అని ప్రశ్నించిన మేరకు ఓంకారం వైపు వెళ్లాలని లక్ష్మీదేవి చెప్పింది. ఓంకారం లోపలే ఉంది దారి వెంటే వెళ్ళమని హైమావతి సూచించారు. గుడి ప్రాంతాలలో లక్ష్మీదేవి కనపడకపోవడంతో ఆమె బంధువులు ఆటోవేసుకుని సోమయాజుల పల్లె పరిసరాలలో కూడా గాలింపు చర్యలు చేపట్టారు. తిరిగి మరల ఓంకారం వైపు వెళ్లి మరోసారి గాలింపు చర్యలు చేపట్టారు. అప్పటికి కూడా లక్ష్మీదేవి ఆచూకీ తెలియ రాలేదు. ఈ విషయం పోలీసులకు సమాచారం అందడంతో ఆది వారం సాయంత్రం ఎస్ఐ జగన్మోహన్ తమ సిబ్బందితో ఓంకార పుణ్యక్షేత్రానికి చేరుకొని లక్ష్మీదేవి ఆచూకీ కొరకు పుణ్యక్షేత్రం పరిసర ప్రాంతాలను పరిశీలించారు. లక్ష్మీదేవి ఆచూకీ కానరాకపోవడంతో ఆదివారం రాత్రి ఆమె బంధువులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. డ్రోన్ సాయంతో కూడా పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. లక్ష్మీదేవి అదృశ్యమైన సంఘటన తెలిసిన వెంటనే ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝా, సెక్షన్ ఆఫీసర్లు నాగరాజు, ప్రొటెక్షన్ వాచర్లు సిబ్బందితో కలిసి ఆదివారం రాత్రి నుండి సోమవారం తెల్లవారుజాము వరకు అటవీ ప్రాంతమంతా జల్లెడ పట్టారు. రాత్రిపూట లక్ష్మీదేవి క్రూర జంతువుల దాడికి గురి అయ్యిందేమో అన్న అనుమానంతో అటవీ సిబ్బంది అటవీ ప్రాంతమంతా గాలించారు. తిరిగి సోమవారం ఉదయం కూడా అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలకు సిబ్బందిని పురమాయించే సమయంలో లక్ష్మీదేవి మృతి చెందింది అన్న సమాచారం వెలుగు చూసింది. తెలుగు గంగ బ్రిడ్జి నుండి మహానందికి వెళ్లే రస్తాలో కిలోమీటర్ దూరంలో మృతి చెంది పడి ఉన్న లక్ష్మీదేవిని పోలీసులు గుర్తించారు. మిట్ట మధ్యాహ్నం ఓంకారం పుణ్యక్షేత్రం నుండి రెండు కిలోమీటర్ల దూరం వరకు ఆమె ఎందుకు రావాల్సి వచ్చింది అనే అనుమానం కూడా





పలువురిలో తలెత్తింది. మిట్ట మధ్యాహ్నం ఆమె నడుచుకుంటూ రావడంతో ఎండ వేడిమికి తాళలేక స్పృహ తప్పి పడిపోయి ఉంటుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. అదీ కాక లక్ష్మీదేవి బ్లడ్ ప్రెషర్ షుగర్ వ్యాధులు కూడా ఉన్నాయని, ఆ కారణంగానే జబ్బులు వికటించి స్పృహ తప్పి పడి పోయి మృతి చెంది ఉంటుందని పలువురు భావిస్తున్నారు. ఈ సంఘటన తెలిసిన వెంటనే నంద్యాల రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై జగన్మోహన్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దైవ దర్శనానికి వచ్చి ఓ మహిళ మృతి చెందడం ఇదే ప్రథమమని చెప్పవచ్చు. లక్ష్మీదేవి ఆచూకీ కోసం తీవ్రంగా శ్రమించిన అటవీ అధికారుల ఫలితానికి ప్రయోజనం లేకుండా పోయింది.

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు



**కర్నూలు నంది పత్రిక బ్యూరో** జనసేన పార్టీ అధినేత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ అస్వస్థతకు గురై నిన్నటి రోజున శాస్త్ర చికిత్స చేశారని తెలియగానే తెలుగు రాష్ట్రాల ప్రజలు మెగా అభిమానులు ఆందోళన చెందారని జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింతా సురేష్ బాబు అన్నారు. శస్త్ర చికిత్స విజయవంతం కావడంతో పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని సోమవారం స్థానిక అగ్రసేని హాస్పిటల్స్ సమీపన శివాలయంలో శివాభిషేకం చేసి ప్రత్యేక పూజలు అభిమానుల సమక్షంలో నిర్వహించి ఆ మహా శివునికి 101 కొబ్బరికాయలు సమర్పించారు. వారు మాట్లాడుతూ బోలా శంకరుని ఆశీస్సులు పవన్ కళ్యాణ్ కి మరింత శక్తిని ప్రసాదించి ఈ అస్వస్థత పూర్తిగా తొలగి ఆయురారోగ్యాలతో మరింత బలంగా ప్రజా సేవలో నిమగ్నమై కావాలని ఆకాంక్షించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పిబివి సుబ్బయ్య , వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్ , మధు, గంగాధర్, సుమలత అనిత పద్మావతి, బజారి, షబ్బీర్, కొండల్, సతీష్, కృష్ణా నాయుడు, నగేష్, రంగయ్య, చంద్రమౌళి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అపర చాణిక్యుడు చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన టిడిపి జిల్లా కార్యదర్శి నాగరాజు యాదవ్





**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు వేడుకలను కర్నూలు జిల్లా కార్యదర్శి నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు శాసనమండలి సభ్యులు బిటి నాయుడు కూడా చైర్మన్ రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, ఉమ్మడి కర్నూలు జిల్లా మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్ నూతనంగా నియమించబడిన రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజీవ్ కుమార్, ప్రభాకర్ రాష్ట్ర కార్యదర్శులు ధరూర్ జేమ్స్, కె.వి పద్మలతారెడ్డి కార్యకర్తలు అందరూ ఆధ్వర్యంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగింది ఈ సందర్భంగా ముందుగా పార్టీ కార్యాలయం ఆవరణంలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది . అనంతరం కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు పంచుకొని తినడం జరిగింది రానున్న రోజుల్లో ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని భగవంతుడు వారికి మంచి ఆయుష్షును ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు చంద్రబాబు నాయుడు అతి చిన్న వయసులోనే రాజకీయాల్లోకి వచ్చి ఎన్నో ఉన్నతమైన పదవులు చేపట్టినవాడు అనుభవజ్ఞుడు ఎంతో దీర్ఘకాలంగా ముఖ్యమంత్రిగా పని చేసిన అనుభవం గలవాడు కేంద్ర రాజకీయాలలో చక్రం తిప్పిన వాడు ఆయన మన రాష్ట్రంలో ఎన్నో సేవా కార్యక్రమాలు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అవలంబించిన చంద్రబాబు నాయుడు పార్టీ బాధ్యతలు చేపట్టిన అప్పటినుంచి పని చేసిన కార్యకర్తలకు నాయకులకు తగిన విధంగా గుర్తింపులు వారిని ప్రోత్సహించడం జరిగింది.

చంద్రబాబు నాయుడు మంచి పరిపాలన దక్షకుడని సంస్కరణ తీసుకొని వచ్చాడని అలాగే ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశాడని అందువలనే చంద్రబాబు నాయుడు ప్రజలలో మంచి గౌరవం గుర్తింపు ఉంది అని తెలియజేశారు గత వైసిపి ప్రభుత్వ హాయంలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించడం జరిగింది టిడిపి నాయకుల పైన కార్యకర్తల పైన అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేయించారని ఇందులో చంద్రబాబు నాయుడు కూడా అరెస్టు చేసి సుమారు 53 రోజులు జైల్లో పెట్టి ఉంచిన వ్యక్తి జగన్ అని చంద్రబాబు ఏ మాత్రం కృంగిపోలేదని తాను ఏ తప్పు చేయలేదని అందువల్లనే భయపడవలసిన అవసరం లేదని ధీమాగా ధైర్యాన్ని నింపారు తిరిగి 2024 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ఓడించి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్క దిద్ది రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు విదేశాలలో పర్యటించి పెట్టుబడులు కాబట్టి పరిశ్రమల స్థాపనతో యువత యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని చంద్రబాబు నాయుడుకి నారా లోకేష్ కూడా తోడుగా ఉంటూ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో ఎంతో శ్రమ పడుతున్నారని గుర్తు చేశారు జగన్ హాయంలో అన్నా క్యాంటీన్ బంద్ చేయించి అనేక పేదల కడుపులు కొట్టారని 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే మళ్ళీ అన్న క్యాంటీన్ పునః ప్రారంభించారని గుర్తు చేశారు ఈరోజు చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్భంగా వారి సతీమణి నారా భువనేశ్వరి 76 లక్షల రూపాయలు అన్న క్యాంటీన్లకు ఇచ్చి అన్న క్యాంటీన్లలో ఈరోజు ఉచితంగా భోజనం అందించాలని చెప్పారు 76 సంవత్సరాల వయసులో కూడా యువకుడిలా అభివృద్ధి సంక్షేమ పథకాల కోసం అనునిత్యం పాటు పడుతున్నారని ఇలాంటి నాయకత్వంతో పనిచేయడం ఎంతో గర్వంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొరకంచి రవికుమార్, ముంతాజ్, సంజీవ లక్ష్మి, జికియా అన్సారి,

విజయలక్ష్మి, మాంతా లక్ష్మీనారాయణ, నాగేంద్ర, విజయ్ కుమార్, ఎల్ వి ప్రసాద్, రవికుమార్, సోమిశెట్టి నవీన్, రాజశేఖర్ రెడ్డి, మల్లికార్జున గౌడ్, వి హనుమంతరావు చౌదరి, సుంకన్న, మారెన్న, అఖిల్, సత్రం రామకృష్ణుడు, తిరుపాల్ బాబు, మాదాసి ఎల్లప్ప, నంది మధు, మారెన్న, ఏ వై ఎన్ బాబు రాజు, నరసింహులు, మల్లెల పుల్లారెడ్డి, కుంపటి కృష్ణుడు, బాల వెంకటేశ్వర రెడ్డి, బేతం కృష్ణుడు, డాక్టర్ ప్రవీణ్, పి నాగేశ్వరరావు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్,ప్రైవేట్ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లను అరికట్టాలి.

### ప్రభుత్వ నిబంధనలను విరుద్ధంగా ఫ్లెక్సీలు కట్టి ప్రచారం చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి కర్నూల్ కలెక్టర్ కి పి డి ఎస్ యు, ఏఐఎస్ఎ ఆధ్వర్యంలోవినతిపత్రం ఇవ్వడం జరిగింది



**కర్నూలు నంది పత్రిక ......** స్థానిక కర్నూల్ నగరంలో కలెక్టర్ కార్యాలయంలో పి డి ఎస్ యు, ఏఐఎస్ఎ ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా పిడి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు కె.రమణకుమార్, ఏఐఎస్ఎ జిల్లా సహాయ కార్యదర్శి పవన్ సాయి మాట్లాడుతూ.... జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థల్లో రంగురంగుల కరపత్రాలతో విద్యార్థుల తల్లిదండ్రులకు మోసపూరిత మాటలు చెప్పి విద్య అధికారులను కళ్ళు కప్పి ఈరోజు కార్పొరేట్ ప్రైవేట్ విద్య సంస్థల యాజమాన్యం కరపత్రాలను ముద్రించి, ఈరోజు వీధి వీధినా ప్రచారం చేస్తూ అడ్మిషన్లు చేస్తున్న దుర్మార్గమైన పరిస్థితి ఇప్పుడు ఉన్నది. అంతేకాకుండా విద్యాసంస్థల్లో పనిచేసే ఫ్యాకల్టీ కూడా మీరు కచ్చితంగా అడ్మిషన్లు చేయిస్తేనే మీకు జాబ్ ఉంటుందని ఒక నిబంధన పెట్టి ఈరోజు ఫ్యాకల్టీని కూడా వీధి వీధినా తిప్పేటువంటి దుర్మార్గమైన పరిస్థితి ఉన్నది.తక్షణమే స్థానిక విద్యాధికారులు కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు కొమ్ములు కాస్తున్నారా లేక ప్రభుత్వా నిబంధనలను కాపాడుతున్నారా అని విద్యాధికారులను ప్రశ్నిస్తున్నాం.ఇప్పటికైనా కళ్ళు తెరిచి తక్షణమే స్పందించి ఏ విద్యాసంస్థలు అయితే ముందస్తు అడ్మిషన్ నిర్వహించారో ఆ అడ్మిషన్లను తక్షణమే రద్దుచేసి,అడ్మిషన్లు చేయించినటువంటి విద్యాసంస్థలను తక్షణమే సీజ్ చేయాలని కోరుతున్నాం . ఈ కార్యక్రమంలో నాయకులు వీరేష్, రాము, వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి మార్గదర్శకుడు విశ్వగురు మహాత్మా బసవేశ్వర



### జిల్లా కలెక్టర్ డాక్టర్. ఏ. సిరి

**కర్నూలు, నంది పత్రిక బ్యూరో....**విశ్వ గురుమహాత్మా బసవేశ్వర తన జీవితాంతం సౌభ్రాతృత్వం, సమానత్వం అనే విలువలను ఆచరణలో పెట్టి సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. సోమవారం కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో సెట్కూర్ ఆధ్వర్యంలో మహాత్మా బసవేశ్వర 893వ జయంతిని పురస్కరించుకొని వీరశైవ సంఘాల నాయకులు, అధికారుల తో కలిసి జిల్లా కలెక్టర్ మహాత్మా బసవేశ్వర చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజంలో కుల వ్యవస్థను వర్ణ భేదాలను లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది మహాత్మా బసవేశ్వర అని కొనియాడారు. కర్ణాటక రాష్ట్రం బాగేవాడి లో జన్మించిన మహాత్మా బసవేశ్వర బసవన్న వచ్చిన సాహిత్యంతో ప్రజలందరిని కులమతాలకతీతంగా ఏకం చేశారన్నారు. కాయమే (శరీరం) కైలాసమని, చాటి శ్రమజీవులకు అత్యంత గౌరవం తీసుకొచ్చారన్నారు. దేహమే దేవాలయం అని, శ్రమని మించిన సౌందర్యం లేదని బోధించారన్నారు. కుల వివక్షను ఖండిస్తూ ప్రతి మనిషి సమానమే అన్న భావనను ఆయన ప్రచారం చేసినట్లు గుర్తుచేశారు. సౌభ్రాతృత్వం అనే విలువను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, పరస్పర గౌరవం, ప్రేమ, సహకారంతో కూడిన సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (ఇంచార్జి) చిరంజీవి, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, జిల్లా పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ అధికారి లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గాండ్ల శ్రీధర్, జిల్లా క్రీడ ప్రాధికార సంస్థ అధికారి భూపతి రావు, రాష్ట్ర వీరశైవ ఐక్య వేదిక అధ్యక్షులు మల్లికార్జునప్ప, ఉపాధ్యక్షులు వీర శేఖరప్ప, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖరప్ప, రాష్ట్ర జంగమ సంక్షేమ సమాజం అధ్యక్షులు మల్లికార్జునయ్య, వీరశైవ సాధికార సమితి కన్వీనర్ టి.డి.పి శివ రాజు, యాగంటీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల ఫిర్యాదులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించండి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నంది పత్రిక బ్యూరో...**ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి దరఖాస్తును పరిశీలించి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారులకు అందజేసే ఎండార్స్‌మెంట్లు స్పష్టంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. రీ–ఓపెన్ అయిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని పరిష్కరించాలన్నారు. ఎట్ టూ వ్యూ లో ఏ ఒక్క అర్జీ పెండింగ్ లో ఉండకూడదన్నారు. అధికారుల లాగిన్ లోకి వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలన్నారు. 1100 కాల్ సెంటర్ ద్వారా సిటిజన్ ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారని, ఫీడ్ బ్యాక్ ద్వారా సంతృప్తి వ్యక్తపరిచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నంది పత్రిక
మంగళవారం 21 - 04 -2026

# సంక్షోభంలో అవకాశాలు సృష్టించడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కె సాధ్యం.





## మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి.

**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 20 ( నంది పత్రిక )** రాష్ట్రం సంక్షోభంలో ఉన్నా అవకాశాలు సృష్టించడం ఒక్క ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కె సాధ్యమని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా నంద్యాల పట్టణంలోని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి ఉత్సాహంగా జన్మదినాన్ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా భూమా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ... సంక్షోభంలో కూడా అవకాశాలు సృష్టించుకోవడం అంటే ఏమిటో చూపించిన నాయకుడు చంద్రబాబు నాయుడు గారేనని అన్నారు. ఆయన ముందుచూపుతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైటెక్ సిటీ నిర్మాణం చేసి అభివృద్ధికి కొత్త దిశ చూపించారని పేర్కొన్నారు.గత పాలకుల విధానాల వల్ల రాష్ట్రం ఎదుర్కొన్న సమస్యలను ప్రస్తావిస్తూ, నేడు ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధాని అమరావతి అని భారత ప్రభుత్వం ద్వారా చట్టబద్ధత కల్పించిన నాయకుడు చంద్రబాబు నాయుడు గారేనని తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడం, పరిశ్రమలను తీసుకురావడం తద్వారా రాష్ట్ర యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించడం ద్వారా అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్న దూరదృష్టి కలిగిన నాయకుడు చంద్రబాబు గారు అని కొనియాడారు. రాష్ట్ర ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, లోటు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రాన్ని పాలిస్తూ ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్న రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలకు ఎక్కడ లోటురాకుండా అందిస్తున్నారని ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల నియోజకవర్గానికి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కేక్ కటింగ్ చేసి, ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ వేడుకలను ఘనంగా నిర్వహించారు.




## ఫ్రీ మాన్సూన్ పద్ధతి ద్వారా భూమిలో తేమను కాపాడుకోవచ్చు

### మండల వ్యవసాయాధికారి జీరా గణేష్



**మంత్రాలయం , ఏప్రిల్ 20, :-** ప్రీ మాన్సూన్ పద్ధతి ద్వారా భూమిలో తేమ నిల్వ ఉండి నీరు త్వరగా ఆవిరి కాకుండా కాపాడుతుందని మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని చెట్నెహాళ్ళిలో గ్రామంలో మాన్సూన్ డ్రై సోయింగ్ విధానం రైతులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలకరి వర్షాలు పడే ముందుభూమి తీవ్ర ఎండల ప్రభావం నుండి రక్షించేందుకు ఫ్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ విధానం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ఈ విధానం ద్వారా భూమికి సహజ సిద్ధంగా సారవంతమవుతుందని , రైతులు తక్కువ పెట్టుబడితో మంచి లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. అనంతరం మంత్రాలయం ప్రకృతి వ్యవసాయ ఏపిసిఎన్ఎఫ్ ఇంచార్జ్ మాట్లాడుతూ నూనె జాతులు, గడ్డి జాతులు, తీగజాతులు, ఆకుకూరలు, కూరగాయలు, అప రాలు వంటి 32 రకాల విత్తనాలను కలిపి 13 కిలోల విత్తనాలను ఒకేసారి పొలంలో వెదజల్లారు. ఈ విధంగా విత్తనాలను చల్లి సాగు చేయడం వల్ల భూమిలో సహజ సిద్దంగా నత్రజని కార్బన్ పదార్థాలు ఏర్పడి నేల సారవంతంగా మారుతుందని వివరించారు. అంతేకాకుండా కలుపు మొక్కల పెరుగుదలను తగ్గించడంలో కూడా ఈ విధానం కీలకపాత్ర పోషి స్తుందన్నారు. ఈ విధంగా విత్తనాలు వెదజల్లడం వల్ల డిఏపి యూరియా వంటి రసాయన ఎరువులను తగ్గించడం జరుగుతుందన్నారు. భూమిలో సూక్ష్మజీవులను కాపాడుతూ నేల సారాన్ని పెంచే ఈ పద్ధతిని రైతులు విస్తృతంగా అనుసరించాలన్నారు. నీటి ఎద్దడి తట్టుకునే సామర్థం ఈ విధానానికి ఉందని ప్రకృతి వ్యవసాయానికి ఇది బలమైన మద్దతుగా నిలుస్తుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భూమి సారాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మండలంలోని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, తిరుమల్ రెడ్డి, పద్మశ్రీ, హరినాథ్ రెడ్డి, శాంతరాజు,లక్ష్మి మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## వృద్ధుల మధ్య ముఖ్యమంత్రి పుట్టిన రోజు వేడుకలు.

**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 20 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణం రైతు నగర్‌లోని ప్రతిభ వృద్ధాశ్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత, విజనరీ లీడర్ శ నారా చంద్రబాబు నాయుడు గారి 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చీవీణ ఫిరోజ్ వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ముఖ్యమంత్రికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా చీఎం ఫిరోజ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి నెల నుంచే పెన్షన్ మొత్తాన్ని పెంచి లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. వృద్ధులు, బలహీన వర్గాల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ కట్టుబడి పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అవ్వ తాతలందరి ఆశీస్సులు పొంది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల టీడీపీ కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి, అడ్వకేట్ బాబురావు, జయప్రకాష్,హిదాయతుల్లా ఖాన్, వృద్ధాశ్రమం నిర్వాహకులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## అభ్యుదయవాది బసవేశ్వరుడు

### నగరపాలక డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** సమాజంలో కుల, వర్ణ, లింగ వివక్షతను వ్యతిరేకించిన అభ్యుదయవాది మహాత్మా బసవేశ్వరుడు అని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. మహాత్మా శ్రీ బసవేశ్వర జయంతిని పురస్కరించుకొని నగర పాలక కార్యాలయంలో బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ.. కర్నూలు నగరంలో మహాత్మా బసవేశ్వరుని పేరుతో ఒక సర్కిల్ ఏర్పాటు చేయడం హర్షిందగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, సూపరింటెండెంట్లు రామక్రిష్ణ, జి.ఎం. శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## గత వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటిన్లను రద్దు చేసి పేదల పొట్ట కొట్టింది.. ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** గత వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటిన్లను రద్దు చేసి పేద ప్రజల పొట్ట కొట్టిందని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు.. సీ.ఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా నగరంలోని పాతబస్టాండ్ వద్ద ఉన్న అన్నా క్యాంటిన్ లో నిర్వహించిన ఉచిత అన్నదానం కార్యక్రమంలో కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తో కలిసి ఆయన పాల్గొన్నారు..ఈ సందర్భంగా ప్రజలకు స్వయంగా భోజనం వడ్డించిన ఎంపీ, అనంతరం వారితో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతను పరిశీలించారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఆయన సతీమణి భువనేశ్వరి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు 270 అన్నా క్యాంటిన్లలో ఉచిత అన్నదానాలకు 76 లక్షల రూపాయలు విరాళం అందించడం జరిగిందన్నారు... అన్నా క్యాంటీన్ల ద్వారా పేద ప్రజలకు, కూలీలకు, నిరుద్యోగులకు కేవలం 5 రూపాయలకే నాణ్యమైన, రుచికరమైన భోజనం అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...



## తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా అన్న క్యాంటీన్లో భోజనాలు వడ్డించిన కర్నూల్ పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజ్



**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా ఈ రోజు కర్నూలు నగరం, పాతబస్టాండ్ లోని అన్న క్యాంటీన్ నందు కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి పి.నాగరాజు యాదవ్, తెలుగుయువత జిల్లా అధ్యక్షులు యస్.అబ్బాస్, రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు సోమిశెట్టి నవీన్ కుమార్, కర్నూలు నగర పార్టీ అధ్యక్షులు కొరకంచ రవి కుమార్ క్యాంటీన్ కు విచ్చేసిన ప్రజలకు భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేయడం జరిగింది.. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ నారా భువనేశ్వరి అన్న క్యాంటీన్ చారిటబుల్ ట్రస్ట్ కు రూ 76 లక్షలు విరాళం అందజేయడయం ఆదర్శనీయమని, పేదలకు మూడు పూటలా కడుపునిండా అన్నం పెట్టే లక్ష్యంతో అన్న క్యాంటీన్ వ్యవస్త ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు

## నంద్యాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థించిన మదరస విద్యార్థులు



**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 20 ( నంది పత్రిక )**నంద్యాల పట్టణంలోని నందమూరి నగర్‌లో గల మదరస ఏ తోయ్యిబా ప్రాంగణంలో నారా చంద్రబాబు నాయుడు గారి 76వ జన్మదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చీవీణ ఫిరోజ్ గారు హాజరై సలీం నగర్ టీడీపీ నాయకులు =ఖ హిదాయతుల్లా ఖాన్ ఆధ్వర్యంలో మదరసా విద్యార్థులకు ఏర్పాటు చేసిన భోజన విందును వారికీ అందజేశారు. అనంతరం నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి కృషి చేస్తున్న విజనరీ నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఎల్లప్పుడూ సంపూర్ణ ఆరోగ్యంతో, సుఖసంతోషాలతో వర్ధిల్లుతూ రాష్ట్ర అభివృద్ధికి మరింత సేవలు అందించాలని మదరసా విద్యార్థులు అనంత కరుణామయుడైన అల్లాహ్‌ను ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ముఫ్తి రఫీ అహ్మద్, హైదతుల్లా ఖాన్,మాబాష, ఫరూక్, ఖాజా, ముషరాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి 76వ పుట్టిన రోజు వేడుకలు



**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 20 ( నంది పత్రిక )** నంద్యాల టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి వర్యులు చీ.వీఎ.ఫరూక్, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చీ.వీఎ.ఫిరోజ్, రాష్ట్ర యువ నాయకుడు చీ.వీఎ.ఫయాజ్ గారి ఆదేశాల మేరకు వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు గారు మాట్లాడుతూ ముందుగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆయన పుట్టిన రోజు సందర్భంగా వికాలాగులకు,వృద్దులకు పాలు,పండ్లు,బ్రెడ్లు వంటివి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు తాటికొండ మహేష్ బాబు, హిమామ్ హుస్సేన్,వడ్డేనాగేంద్ర,కుమ్మరి కోటీశ్వరుడు,కల్కి రాఘవేంద్ర,తలారి మల్లయ్య, డ్రైవర్ రమణ, తలారి జగన్ కుమారు,ఖాజ తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంత్రాలయం లో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**మంత్రాలయం ,ఏప్రిల్ 20, :-** మండల కేంద్రమైన మంత్రాలయం లో టీడీపీ మాజీ మండలాధ్యక్షులు పన్నగా వెంకటేష్ స్వామి అధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ముందుగా ప్రవేయిట్ వసతి గృహంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీ నివాసరెడ్డి , మాజీ టీడీపీ మండలాధ్యక్షులు పన్నగా వెంకటేష్ స్వామి కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి రాజధాని అమరావతి ఏర్పాటు చేయడంలోనూ , రాష్ట్ర ప్రజలు అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు మాధవరం అమర్నాథ్ రెడ్డి , బిసి సెల్ జనరల్ సెక్రటరీ వట్టెప్ప నరసింహ , మీడియా కో ఆర్డినేటర్ విజయరామిరెడ్డి , .టీడీపీ సీనియర్ నాయకులు వగరూర్ అబ్దుల్ , హండే హనుమంతు , చిన్న సుంకప్ప , ఏబు , చిన్న భీమ , చెట్నెహళ్ళి తిక్కస్వామి , సున్నం రామకృష్ణ , గనెకంటి గురురాజా , తదితరులు ఉన్నారు.

# అర్జీలను ప్రత్యేక శ్రద్ధ తో పరిష్కరించాలి



## జిల్లా జాయింట్ కలెక్టర్

**వైఎస్ ఆర్ కడప జిల్లాబ్యూరో చీఫ్ ,ఏప్రిల్ 20:నంది పత్రిక** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా .నిధి మీనా అధికారులను ఆదేశించారుసోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ తో పాటు ఇంచార్జి డి ఆర్ ఓ వెంకట పతి,వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తోందన్నారు.ఈవేదిక ద్వారా అంతే అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని, అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలనన్నారు.

ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకం గా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరి గా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలాఅర్జీలనుపరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలని, జిల్లా అధికారులకు అందిన అర్జీలను పరిష్కరించేందుకు సమయం కేటాయించి సమీక్ష చేయాలన్నారు..అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు.. మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలో ప్రధాన రహదారులు, డ్రైనేజీలు, డ్రైనేజీ ఆక్రమణలు, పన్నుల భారం తదితర అంశాలపై విచారణ జరిపి మైదుకూరు ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ రైతు సేవా సమితి వారు అర్జీ సమర్పించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కులాలకు ప్రభుత్వం కార్పొరేషన్ ల ద్వారా రుణాలు మంజూరు చేయవలసిందిగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య వారు అర్జీ సమర్పించింది .వైఎస్సార్ కడప జిల్లా వై జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ భవనం శిథిలావస్థ దశలో నిలిచిపోయిందని పేర్కొంటూ, ఆ భవనాన్ని తిరిగి ప్రారంభించాలని అంబేద్కర్ స్టూడెంట్ యూత్ ఫెడరేషన్ వారు అర్జీ సమర్పించింది.

నందలూరు మండలం, నాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన యం.సుజాత తమకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయవలసిందిగా కోరుతూ అర్జీ సమర్పించారు. .బద్వేలు మండలం, గోపవరం గ్రామానికి చెందిన చిన్ని చెంచు రత్నం తమ భూమిని ఇతరులు ఆక్రమించారని పేర్కొంటూ, తమ భూ సమస్య ను పరిష్కరించవలసిందిగా అర్జీ సమర్పించారు. .మైదుకూరు మండలం, సర్వాయపల్లి గ్రామానికి చెందిన యం.పుల్లారెడ్డి గారు తమ అల్లుడు నారాయణ రెడ్డి పేరు హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ లో ఉండటంతో ప్రభుత్వ పథకాలు అందడం లేదని పేర్కొంటూ,ఆ పేరును తొలగించవలసిందిగా కోరుతూ అర్జీ సమర్పించారు..వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన వై. గోపాల్ గారు తమ కుమార్తె పేరుమీద ఉన్న టిడ్కో గృహాన్ని తమ పేరుమీదకు మార్చవలసింది గా అర్జీ సమర్పించారు. .వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన పెనుగొండ పుల్లమ్మ రేషన్ కార్డు మంజూరు చేయవలసిందిగా అర్జీ సమర్పించారు..



# కారల్ మార్క్స్ నగర్ వాసులకు ఒరిజినల్ పట్టాలు ఇవ్వాలి,,,సిపిఐ



**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కె సి కెనాల్ ప్రక్కన ఉన్న కారల్ మార్క్స్ నగర్ వాసులకు ఒరిజినల్ పట్టాలు ఇవ్వాలని సోమవారం కలెక్టర్ ఆఫీస్ లో స్పందన కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సిరి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది కలెక్టర్ ని కలిసిన వారిలో సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి నగర సహాయ కార్యదర్శి లు డి శ్రీనివాసరావు సి మహేష్ నగర కార్యవర్గ సభ్యులు నల్లన్న నాగరాజు శాఖా కార్యదర్శి నాగరత్నమ్మ నాగరాజు బాబు కలెక్టర్ కలిసి వారిలో ఉన్నారు కలెక్టర్ తో సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 2008 సంవత్సరం కల్లూరు మండల తాసిల్దార్ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు పంపిణీ చేయడం జరిగినది తర్వాత సంవత్సరం హౌసింగ్ లోన్ పెట్టుకొని పట్టాను హౌసింగ్ బోర్డు వారు పేదల పట్టాలని తాకట్టు పెట్టుకొని లోన్లు మంజూరు చేయడం జరిగినది వచ్చిన డబ్బులతో ఇంటి నిర్మాణం చేసుకొని కాపురం ఉంటూన్నాం ఆనాటి నుండి నేటి వరకు హౌసింగ్ అధికారులు లోన్లు కట్టమని గాని చెల్లించాలని ఏ అధికారి మమ్ములను అడగలేదు ఇప్పటిదాకా మా ఒరిజినల్ పట్టాలు హౌసింగ్ అధికారుల దగ్గరే ఉన్నాయని మా పట్టాలు మాకు ఇప్పించాలని కలెక్టర్ ని కోరగా పక్కనే ఉన్న హౌసింగ్ అధికారులను పిలిపించి ఈ సమస్యను పరిష్కారం చేయాలని చెప్పడం జరిగినది అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీ సమస్య పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని కలెక్టర్ సిపిఐ నాయకులకు హామీ ఇవ్వడం జరిగినది.

# ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకల సందర్బంగా

### అన్నా క్యాంటీన్‌లో పేదలకు స్వయంగా అల్పాహారం వడ్డించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి



**నంది పత్రిక –డోన్** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం డోన్ పట్టణంలోని అన్నా క్యాంటీన్‌లో సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, పేదలకు అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నా క్యాంటీన్‌కు వచ్చిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోట్ల స్వయంగా అల్పాహారాన్ని వడ్డించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించారని కొనియాడారు. "రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం కోసం నిరంతరం శ్రమించే నాయకుడు చంద్రబాబు. ఆయన జన్మదినాన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సాధారణ పౌరుడిలా పేదలతో కలిసి కూర్చుని భోజనం చేశారు. భోజనం చేస్తూనే అక్కడికి వచ్చిన ప్రజల సమస్యలను, వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి అందేలా చూస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లక్కసాగరం లక్ష్మి రెడ్డి,వలసల రామకృష్ణ,హరికిషన్,లక్ష్మి నారాయణ, శ్రీనివాసులు,అన్వర్ బాషా,స్థానిక పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# రైతు నగరం బిఆర్సి ఆర్సి సెంటర్ నందు పిఎండిఎస్కిట్ల పంపిణీ



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 20 . (నంది పత్రిక ):**ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ఏపీసీఎన్ఫ్ మరియు రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో రైతు నగరం బృందావనం బిఆర్సి ఆర్సీ సెంటర్ నందు పిఎండిఎస్ కిట్ల తయారీ మరియు పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా వివిధ రకాల జాతులకు చెందిన 30 రకాల విత్తనాలను స్వీకరించి పచ్చి రొట్టె ఎరువుల భాగంగా 100 పీఎండీఎస్ కిట్లు తయారు చేయడం జరిగింది. ప్రకృతి వ్యవసాయానికి పీఎండీఎస్ కిట్స్ ఒక వజ్ర ఆయుధం లాంటివి. పిఎండిఎస్ కిట్లను ఉపయోగించడం వలన పొలాలలో డీఏపీ యూరియా లాంటి రసాయనాలు ఉపయోగించకుండా భూమికి బలాన్ని చేకూర్చవచ్చు నేల సారవంతం అవుతుంది పంట దిగుబడి పెరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు రైతు సాధికార సంస్థ డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ వై శ్రీనివాసులు మరియు సిబ్బంది బృందావనం బి ఆర్ సి సెంటర్ సుబ్బారావు,మహబూబ్ బాషా,ప్రభావతి డిజిటల్ అసిస్టెంట్ దాసు రైతులు వెంకటేశ్వరరావు ,మద్దిలేటి ధనుంజయ రెడ్డి పాల్గొని రైతులకు పిఎండిఎస్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది.



# ప్యాపిలిలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**నందిపత్రిక –ప్యాపిలి**తెలుగుజాతి ఆశాజ్యోతి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ప్యాపిలి పట్టణంలో అత్యంత వైభవంగా జరిగాయి. డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్యాపిలి మండల తెలుగుదేశంపార్టీ నాయకుల ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి,టి శ్రీనివాసులు,రాజా నారాయణ మూర్తి,సుదర్శన్,కొంగన పల్లె మధు,కుమ్మరి సుధాకర్,ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు.వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మళ్లీ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి దిశానిర్దేశంలో డోన్ నియోజకవర్గంతో పాటు ప్యాపిలి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధిని జోడు గుర్రాలుగా నడిపిస్తున్న చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి ఎంతో అవసరమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో రాంమోహన్, మధు,నాగేంద్ర,ధనం మధు,చల్లా వీరా,రమేష్,గోపాల్, నాగిరెడ్డి,ప్రతాప్ రెడ్డి,ఆదిరెడ్డి,పుల్లయ్య,పరమేష్,రామచంద్ర,రాముడు పాల్గొన్నారు.

# 3డివిజన్ వైసీపీ లోకి భారీగా చేరికలు..



**నెల్లూరు ఏప్రిల్ 20నంది పత్రిక :** నెల్లూరు సిటీ నియోజకవర్గ మూడవ డివిజన్ వైసీపీ ఇంచార్జ్ అక్కలరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో వేణుగోపాల్ నగర్ కు చెందిన సుమారు 60 మంది కి పైగా మహిళామనులు మరియు యువత వైసీపీ పార్టీ తీర్థం పుచ్చుకోవడం ఆదివారం నాడు జరిగింది.రాం జీ నగర్ లోని పార్టీ కార్యాలయం లో ఎమ్మెల్సి, నెల్లూరు సిటీ ఇంచార్జ్ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వారందరికీ పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానిచడం జరిగింది.పార్టీ లో చేరిన ప్రతీ ఒక్కరిని పేరు పేరునా ఆప్యాయంగా పలకరించి వారిలో నూతన ఉత్తేజాన్ని నింపారు. 3డివిజన్ లో వైసీపీ బలోపేతానికి కృషి చేస్తున్న డివిజన్ ఇంచార్జి అక్కలరెడ్డి నారాయణ రెడ్డిని అభినందించారు. అదేవిదంగా ముమ్ముందు పార్టీ భాలోపేతానికి కార్యాచరణ పై పలు విషయాలు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం లోఅభిషేక్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, మల్లికార్జున, ధనుంజయ, సుజాత, రఘురామి రెడ్డి, రమణయ్య,వైసీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పుట్టినరోజు సందర్భంగా అన్న క్యాంటీన్‌లో భోజనం చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 20 ( నంది పత్రిక )** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి 76 వ జన్మదినం సందర్భంగా నంద్యాల పట్టణంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఏ.వి. సుబ్బారెడ్డి గారితో కలిసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్‌ను సందర్శించారు. మంత్రి ఫరూక్ మరియు ఏ.వి. సుబ్బారెడ్డి స్వయంగా క్యూ లైన్‌లో నిలబడి టోకెన్ తీసుకున్నారు. అనంతరం సామాన్య ప్రజలు, కూలీలు మరియు రోగుల సహాయకులతో కలిసి భోజనం చేశారు. క్యాంటీన్‌లో వడ్డించే ఆహార పదార్థాల రుచి మరియు నాణ్యతను మంత్రి ఫరూక్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనాన్ని కేవలం 5 రూపాయలకే అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చాలనే గొప్ప సంకల్పంతో చంద్రబాబు నాయుడు గారు అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించారని . ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాం అని తెలిపారు. ముఖ్యమంత్రి జన్మదినం పురస్కరించుకుని ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని అన్న క్యాంటీన్లలో పేదలకు ఉచితంగా భోజనం పంపిణీ చేస్తున్నట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి.




**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 20 (నంది పత్రిక):**బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయురాలు మెర్సి అన్నారు. సోమవారం బడీఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలంటూ రాష్ట్ర ప్రభుత్వంప్రవేశ పెట్టిన ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా రుద్రవరం మండలం పరిధిలోని హరి నగరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలప్రధానోపాధ్యాయులు మెర్సీ అధ్యర్యంలో బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలంటూ ప్లకార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల మౌలిక వసతులు, ఉచితంగా పుస్తకాలు యూనిఫామ్స్ మధ్యాహ్న భోజన పథకం కింద నాణ్యమైన ఆహారం, మంచి విజ్ఞానంతో కలిగిన విద్యను అందించడమే మా లక్ష్యం అని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఒకప్పుడు చదివిన విద్యార్థులే నేడు ప్రభుత్వ కార్యాలయాల్లో మంచి స్థాయిలో గవర్నమెంట్ ఉద్యోగంచెస్తున్నారని ఈ సందర్భంగా ఆమె విద్యార్థినిలతల్లి తండ్రులకు గుర్తు చేసారు. నేటి బాలలే రేపటి దేశాభివృద్ధిలో మంచి పౌరులుగా ఎదుగుతారని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జాన్సన్ మల్లేశ్వరి పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో మహానంది బంగారు దుకాణంలో బి. ఐ.ఎస్ అధికారుల మెరుపు దాడులు.





**హాల్ మార్క్ హెచ్ యూ ఐడి లేని 3 కేజీల బంగారు ఆభరణాలు సీజ్. తనికిలతో బంగారు దుకాణాలు మూసివేసి పరార్. నంద్యాలలో ఎవరు హల్మర్క్ లేని బంగారు విక్రయించి ప్రజలకు మోసం. బంగారు వ్యాపారులు నకిలీ బంగారము విక్రయించి కోట్లు గడించారా.**

**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 20 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలో బంగారు వ్యాపారుల మోసం ఒక్కసారిగా బట్టబయలు అయింది.పట్టణంలో పెద్ద,పెద్ద బంగారు వ్యాపారులు సైతం ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా ఇన్నేళ్లు నకిలీ బంగారం విక్రయించినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.బంగారు కొనుగోలు,అమ్మకాలు ప్రజలకు సరైన అవగాహన ఉండదు.బంగారు దుకాణం యజమానిపై నమ్మకంతో ప్రజలు బంగారు ఆభరణాలు కొనుగోలు చేస్తారు.బంగారు ఆభరణాలు కు వాడే బంగారు ఒరిజినల్ ఏదో,నకిలీ ఏదో ఎవరికి అర్థం కాదు.24 క్యారెట్లు,22 క్యారెట్లు,18 క్యారెట్ల బంగారు అని వివిధ రకాల ధరలు వ్యాపారులు చెప్పినంత కొనుగోలు చేస్తారు.బంగారు దుకాణాల్లో కొన్నప్పుడు తరుగు ,కూలి,అదే వస్తువు అక్కడే అమ్మితే మళ్ళీ తరుగు ,కూలి తీసుకుంటారు అడిగితే అంతే అనే సమాధానమే వస్తుంది.ఈ నేపథ్యంలోనే అక్షయ తృతీయ కు బంగారు కొనాలని వ్యాపారులు విపరీతమైన ప్రచారాలు చేస్తారు.అక్షయ తృతీయ రోజు బంగారు కనీసం ఒక గ్రాము కొన్నా మీ అదృష్టం వరిస్తుంది అని చెప్పడంతో ప్రతి ఏటా బంగారు ధరలు ఆకాశాన్ని అంటుతున్న మూఢ నమ్మకాలతో అప్పు చేసినా కొనుగోలు చేస్తారు.ప్రభుత్వం బంగారు వ్యాపారులపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో నంద్యాలలో మహానంది బంగారు దుకాణంలో బంగారు ఆభరణాలు హాల్ మార్క్,హెచ్,యూ, ఐడి మార్క్ లేకుండా విక్రయాలు సాగిస్తున్నారని విజయవాడలోని బి. ఐ.ఎస్ అధికారులకు పిర్యాదు అందింది.విజయవాడ నుంచి వచ్చిన బి. ఐ.ఎస్ అధికారులు నంద్యాల పట్టణం మెయిన్ బజారులోని మహానంది బంగారు దుకాణంలో తనికీలు నిర్వహించారు.అధికారుల తనికిల్లో చిన్న ,చిన్న బంగారు వస్తువులు ప్రభుత్వ నిబంధన లేకుండా విక్రయాలు సాగిస్తున్న 3 కేజీల బంగారు ఆభరణాలు అధికారులు సీజ్ చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం 2021 నుంచి బంగారు ఆభరణాలు నాణ్యతవి విక్రయించాలని ప్రతి బంగారు ఆభరణాలు హాల్ మార్క్,హెచ్.యూ.ఐడి విక్రయించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు.నంద్యాలలో ప్రభుత్వ నిబంధనలు లేకుండా నకిలీ హాల్ మార్క్ తో విక్రయాలు సాగిస్తున్నారని సమాచారం మేరకు తనికీలు చేశామన్నారు.ప్రజలు బంగారు ఆభరణాలు కొనుగోలు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకొని,కొనుగోలు చేసిన వస్తువులు తప్పనిసరిగా చెక్ చేయించుకోవాలన్నారు.వ్యాపారులపై నమ్మకంతో కొనుగోలు చేస్తే మోసపోవడం మీ వంతు అవుతుందన్నారు.తనికీలు చేస్తుండడంతో నంద్యాల పట్టణంలోని అన్ని బంగారు దుకాణాలు మూసివేసి పరారయ్యారు.నిజంగా నంద్యాలలో ఒరిజినల్ బంగారు విక్రయిస్తుంటే ఎందుకు దుకాణాలు మూసి వెళ్లారు అని ప్రజలు చర్చించుకోవడం విశేషం.ఇన్నాళ్లు బంగారు ఆభరణాలు కొనుగోలు చేసి మోసపోయామా అని చెప్పుకోవడం విశేషం.రాష్ట్ర వ్యాప్తంగా నంద్యాలలో జరిగిన బంగారు దుకాణంలో బంగారు విక్రయాలకు ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయని ప్రజలకు తెలిసిపోయింది.ఒక్క నంద్యాలలో ఒక్క దుకాణంలో నీ దాదాపు 4.50 కోట్ల బంగారం సీజ్ చేశారంటే మిగతా బంగారు దుకాణాల్లో ఎన్ని కోట్ల బంగారు దొరుకుతుందో ఊహించుకుంటే కళ్ళు బైర్లు కమ్మడం ఖాయం.వాస్తవానికి బంగారు దుకాణం యజమానులు బంగారు ఎక్కడ కొంటారు,వారు ఎవరినుంచి కొంటారు,బిల్లు తో కొంటున్నారా,జీరో లో కొనుగోలు చేసి విక్రయాలు సాగిస్తున్నారా అనే విషయాలు అధికారులు ఎప్పుడైనా తనికీలు చేశారా.బంగారు దుకాణాలు తనికీలు చేయడం లేదంటే అధికారులకు భారీగా ముట్టుతున్నాయని అని అనుకోవాల్సిందే.అధికారులు ఇప్పటికైనా బంగారు దుకాణాలకు బంగారు ఎక్కడ నుంచి కొనుగోలు చేస్తున్నారు,బిల్లు లు ఉన్నాయా,అసలు ఒరిజినల్ బంగారమా,నకిలీ బంగారమా అని దర్యాప్తు చేస్తే ప్రభుత్వానికి ఆదాయం తో పాటు ప్రజలు మోసపోకుండా నాణ్యమైన బంగారు లభిస్తుంది.నంద్యాలలో తనికీలు జరుగుతుండడంతో జిల్లా వ్యాప్తంగా బంగారు వ్యాపారస్తుల్లో కలకలం మొదలైంది.మరో వైపు అధికారులు నిరంతరం తనికీలు భారీగా చేస్తామని చెప్పడంతో వ్యాపారుల్లో వణుకు మొదలైంది.

## బోయిన్నెరువుపల్లెలో ప్రారంభమైన భూముల రీ-సర్వే



**నంది పత్రిక -ప్యాపిలి** ప్యాపిలి మండలం, యస్.రాచర్ల రెవెన్యూ గ్రామ పరిధిలోని బోయిన్నెరువుపల్లె గ్రామంలో సోమవారం నుండి భూముల రీ-సర్వే కార్యక్రమం అధికారికంగా ప్రారంభమైంది. నంద్యాల జిల్లా కలెక్టర్ ప్యాపిలి తహసీల్దార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ, రీ-సర్వే ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు రైతుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సర్వే బృందం ముందుగా సమాచారం అందించిన సమయానికి రైతులందరూ తమ భూముల వద్ద సిద్ధంగా ఉండాలని, అవసరమైన పత్రాలతో హాజరై సర్వే టీంకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ యంత్రాంగంతో పాటు గ్రామ ప్రముఖులు వి ఆర్ఓలు వంశీ, కిరణ్ కుమార్, సర్వేయర్లు అన్వర్ భాషా, భూమిక గ్రామ రెవెన్యూ సహాయకులు, శ్రీరాములు, గాజుల కాంతారావు, డీలర్ క్రిష్ణయ్య, సురేంద్ర చౌదరి,శేఖర్, దామోదర్, వైకుంఠం వెంకట రమణ, ఆలా శేఖర్, శ్రీధర్ స్థానిక రైతులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా నీటి ప్రాజెక్టుల మీద 30న రౌండ్ టేబుల్ సమావేశం

### డిసిసి అధ్యక్షులు క్రాంతి నాయుడు బోయ




**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** కర్నూలు జిల్లా నీటి ప్రాజెక్టుల మీద ఈనెల 30వ తేదీన అన్ని రాజకీయ పార్టీలతో ప్రజాసంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం ఉంటుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు క్రాంతి నాయుడు బోయ తెలియజేశారు. సోమవారం స్థానిక జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం కళా వెంకట్రావు భవనం నుండి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో క్రాంతి నాయుడు బోయ మాట్లాడుతూ కర్నూలు జిల్లా అంటేనే కరువు అని, ఇప్పటికే జిల్లాలో యాభై శాతం పైగా ప్రజలు వలస వెళ్లారని నీటి నిలువలు లేక, సాగు కష్టమై ఎండ తీవ్రత తాళలేక వలస వెళ్లారని అదే నీటి నిలువలు, నికర జలాలు ఉంటే ఈ జిల్లా సస్యశ్యామలం అవుతుందని కావున ప్రభుత్వం అమలు చేస్తాం అని చెప్పిన విధంగా కర్నూలు జిల్లా ముఖ్యమైన నీటి ప్రాజెక్టులు అయినా వేదవతి మరియు గుండ్రేవుల వంటి ప్రాజెక్టులు వెంటనే మొదలు పెట్టాలని వాటి ఆవశ్యకత, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక మీద ఇండియా కూటమి పార్టీలు, వివిధ పార్టీలు, సంఘాల నాయకులతో ఈ నెల 30న జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం కళా వెంకట్రావు భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడమైనది అని అందరూ తప్పకుండా పాల్గొని మీ అమూల్యమైన సందేశాన్ని సలహాలను సూచనలను ఇవ్వవలసిందిగా క్రాంతి నాయుడు బోయ కోరారు.

## మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి

### సిపిఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి



**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 13వ వార్డు పార్టీ కార్యకర్తల సమావేశం బంగారుపేటలోని టీవీఎస్ షోరూం ముందర రాత్రి 7 గంటలకు 13వ వార్డు ఇన్చార్జి ఎం బిసన్న అధ్యక్షతన సమావేశం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఎప్పుడు జరిగిన పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం 52 వార్డులు ఉన్నాయని ఈ 52 వార్డుల కార్పొరేటర్లు వారి వారి సొంత ప్రయోజనాలు మరియు ధనార్జన ధ్యేయంగా పనిచేస్తున్నారని ఏ ఒక్క కార్పొరేటర్ ప్రజల కోసం గాని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన గాని ఏ ఒక్కరోజు మున్సిపల్ కార్పొరేషన్ పాలకమండలి సమావేశంలో మాట్లాడినటువంటి దాఖలాలు లేవని నేడు పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మున్సిపల్ కార్పొరేషన్ పాలకమండలిలో వినిపించాలి అంటే కచ్చితంగా కమ్యూనిస్టులు అవసరమని కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను గెలిపించడం ద్వారా పేద ప్రజల గొంతుగా నిలుస్తారని గతంలో మన పార్టీ 13 వ వార్డు కార్పొరేటర్ గా రెండు పర్యాయలు గెలిచిన సందర్భంగా బంగారు పేట

కేఈ మాదన్న నగర్ ఫిషర్స్ కాంపౌండ్ గిప్సన్ కాలనీ గాంధీనగర్ ఎస్పీ బంగ్లా వెనుక పేదలు మరియు మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం మున్సిపల్ కార్పొరేషన్ లో మాట్లాడుతూ సమస్యలను పరిష్కారం చేస్తూ వందల మందికి పట్టాలు ఇప్పించిన చరిత్ర మన పార్టీకి ఉన్నదని గిప్సన్ కాలనీ ఫిషర్స్ కాంపౌండ్ గాంధీనగర్ ఏరియాలో సిసి రోడ్లను మురికి కాలువలను వేయించిన ఘనత కమ్యూనిస్టు కార్పొరేటర్లకు ఉన్నదని నిత్యం పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి చెందే విధంగా మున్సిపల్ కార్పొరేషన్ పాలకమండలి లో గొంతు వినిపించిన చరిత్ర ఉన్నదని దాంట్లో భాగంగానే ఎప్పుడు ఎన్నికలు జరిగినా కమ్యూనిస్టులు పోటీ చేసిన ప్రతి వార్డుల లో పార్టీ కార్యకర్తలు గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో బంగారు పేట మాజీ కార్పొరేటర్ ఎస్ గిడ్డమ్మ నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు నల్లన్న రామచంద్ర ధనలక్ష్మి సీనియర్ నాయకురాలు నాగేశమ్మ యువజన సంఘం లీడర్ రాజశేఖర్ బాబ్జి మద్దిలేటి మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భరతమాత మందిరం నందు సుందరకాండ ప్రవచన సప్తాహం



**కర్నూలు ప్రతినిధి. ఏప్రిల్ 20 . (నంది పత్రిక ):**మే నెల ఒకటి నుండి ఏడవ తేదీ వరకు కర్నూలు నగరం, నాగిరెడ్డి రెవిన్యూ కాలనీలో వెలసిన శ్రీ భరతమాత మందిరం నందు ప్రసిద్ధ ఉపన్యాసకులు, మధుర వాచస్పతి గుంటూరు జిల్లా, నంబూరు కాళీవనాశ్రమ ప్రధాన పౌరాణికులు శ్రీనివాస రామానుజ దాసుచే శ్రీమద్రామాయణంలోని సుందరకాండపై ప్రవచన సప్తాహం ఏర్పాటు చేసినట్లు విష్ణు సహస్ర నామ బృందం అధ్యక్షులు మల్లెల పెద్ద పుల్లారెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ లను విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పి. కోటేశ్వరరావు, లలితా పీఠం పీఠాధిపతులు సుబ్రహ్మణ్యం స్వామి, తి.తి.దే.హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి తదితరులతో ఆవిష్కరింప చేశారు. సుందరకాండ పారాయణం, శ్రవణం వలన కష్టాలను అధిగమించే శక్తి, ధైర్యం కలుగుతాయని, ఈనాటి సమాజానికి, ప్రత్యేకించి యువతకు హనుమంతుని కార్యదీక్ష, సీతమ్మ చూపించిన ధైర్యసాహసాలు తెలుసుకోవలసిన అవసరం ఉన్నదని, అందుకే ఈ కార్యక్రమాన్ని వారం రోజులపాటు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు మద్దిలేటి, భరతమాత సేవా సమితి అధ్యక్షులు సందడి మహేశ్వర్, భరతమాత సేవా సమితి కార్యదర్శి అయోధ్య శ్రీనివాసరెడ్డి, కోశాధికారి మల్లెల పెద్ద పుల్లారెడ్డి, సహ కార్యదర్శి తూముకుంట ప్రతాపరెడ్డి, కార్యవర్గ సభ్యులు శివ శంకర్ రెడ్డి, చంద్రారెడ్డి, నారాయణరెడ్డి, లావణ్య, అర్చకులు భరద్వాజ్ శర్మ, , శకుంతల, పద్మావతి కాత్యాయనీ, శ్రీలక్ష్మి, విశ్వహిందూ పరిషత్ మందిర అర్చక పురోహిత జిల్లా ప్రముఖ్ శివకోటి చంద్రశేఖర్, వెల్దుర్తి అభయాంజనేయ స్వామి దేవస్థానం ధర్మకర్త రామాంజనేయులు, బొమ్మిరెడ్డిపల్లి శివాలయం ధర్మకర్త లక్ష్మీరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## చదువు చెప్పిన గురువుకు సన్మానం చేసిన పూర్వ విద్యార్థులు



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 20 . (నంది పత్రిక ):**రాయమాల్పురం పాఠశాలలో నేటి పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా గతంలో పనిచేసిన 1998-2002 ఉపాధ్యాయులు సూర్యపోగు ఐజయ్య ను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు.గతంలో తన వద్ద చదువుకున్న మేము ఇప్పుడు ఉన్నత స్థాయిలో ఉన్నామని లెక్చరర్లుగా, టీచర్లుగా, పోలీసులుగా పనిచేస్తున్నారని కొనియాడారు.. ఇటీవల గతనెలలో పొన్నాపురం ఉన్నత పాఠశాల హెచ్ఎమ్ గా ఐజయ్య రిటైర్ ఐనారు.. ఆయనతో పాటుగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు సుబ్బన్నకి సన్మానం చేశారు..ఈ సందర్భంగా సుబ్బన్న మాట్లాడుతూ 28 సంవత్సరాల క్రితం పనిచేసిన గురువును సన్మానించడం గొప్ప పరిణామమని పని చేసే ఉపాధ్యాయులను సమాజం తప్పక గుర్తించుకోవాలనీ ప్రస్తుతం కూడా రాయమాల్పురం పాఠశాలకు మంచి ఉపాధ్యాయులు ఉన్నారని మంచి బోధన అందిస్తున్నారని కొనియాడారు..కార్యక్రమంలో హెచ్ ఎమ్ లక్ష్మణ్ నాయక్ ఉపాధ్యాయులు అనంత లక్ష్మీ,ఓబయ్య, సుజాత, సత్యవతమ్మ మరియు విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు జన్మదిన పురస్కరించుకొని చీరల పంపిణీ చేసిన కూడా చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడురాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 76వ జన్మదినం పురస్కరించుకొని కర్నూల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఈరోజు మహిళలకు చీరల పంపిణీ చేయడం జరిగింది పాత బస్టాండ్ దగ్గర కేక్ కటింగ్ చేయడం మహిళలకు చీరలు పంపిణీ చేయడం అలాగే లక్ష్మీ నగర్లో మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు జన్మదిన పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా పండుగల జరుపుకుంటున్నారని ఈ పండుగ సందర్భంగా నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి 76 లక్షల రూపాయలు అన్న క్యాంటీన్ ట్రస్ట్ కు ఇవ్వడం జరిగింది అన్న క్యాంటీన్ ద్వారా ఈరోజు అనేకమంది పేద ప్రజలకు ఉచితంగా భోజనం పెట్టిన అన్నదాతగా నారా భువనేశ్వరి నిలిచారు. 2014లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత అన్న క్యాంటీన్లను మొదలుపెట్టిన వ్యక్తి చంద్రబాబు నాయుడు ప్రారంభించి ఎంతోమంది పేదలు ఆకలి తీర్చగాలిగారు. అయితే 2019 ఎన్నికలలో గెలిచిన జగన్మోహన్ రెడ్డి అన్న క్యాంటీన్లను రద్దుచేసి పేదల కడుపు కొట్టడం దుర్మార్గమని తెలిపారు అయితే తిరిగి 2024లో అధికారంలోకి రాగానే మళ్లీ అన్న క్యాంటీన్ లను పున ప్రారంభించి పేదల ఆకలి తీరుస్తున్న చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయుష్షు ఆరోగ్యాలతో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజ్ యాదవ్ నగర టిడిపి అధ్యక్షులు రవికుమార్, విక్రమ్ సింగ్,డి జేమ్స్, సోమిశెట్టి నవీన్, ముంతాజ్, అబ్బాస్, హమీద్, రాజలక్ష్మి, అఖిల్, మన్సూర్, అక్షయ కుమారి, మారుతి శర్మ తదితరులు పాల్గొన్నారు



# ఉత్తమ విద్యార్థి అవార్డుల ప్రధానం



**మర్రిపాడు ఏప్రిల్ 20నంది పత్రిక :** చుంచులూరు ఉన్నత పాఠశాలలో 202526 విద్యా సంవత్సరానికి గాను ఉత్తమ విద్యార్థి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. చదువుతో పాటు క్రమశిక్షణ,మంచి విలువలు కలిగిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇంగ్లీషు ఉపాధ్యాయుడు పెంచలరావు కుమారుడు ప్రవాస భారతీయుడు లింగంగుంట రిహాన్ రావు దాతృత్వంతో ఈ అవార్డులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమికొన్నత స్థాయిలో ఉత్తమ విద్యార్థిగా ఎంపికైన సురభి బోయిన శిరీషకు రూ. 5000 నగదు బహుమతిని,ప్రాథమిక స్థాయిలో ఉత్తమ విద్యార్థిగా ఎన్నికైన వనం ప్రజ్ఞకు రూ. 1000 ప్రోత్సాహక బహుమతిని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జొన్నా సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుతో పాటు మంచి ప్రవర్తన,నైతిక విలువలను కూడా అలవర్చుకున్నప్పుడు మాత్రమే ఉన్నత స్థాయికి ఎదగగలరని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ భాస్కర్ మాట్లాడుతూ ఈ అవార్డులు విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించడమే కాకుండా,ఉన్నత లక్ష్యాల వైపు ముందుకు సాగేందుకు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎం.సి చైర్మన్ రమణయ్య,ఉపాధ్యాయులు డి.వి.రమణయ్య,పెంచలరావు,బాలాజీ,మల్లికార్జున స్వామి,తిరుపాలు,రహిమ,కలిశెట్టి రాజేంద్ర కుమార్,సునీత,యలగాల శ్రీనివాసులు,రాఘవేంద్ర,ప్రసాద్,అవార్డు గ్రహీతల తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి రోగులకు అన్నదానం

### హాయ్ మాత సేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు జగదీష్ బాబు



**కుప్పం ( నంది పత్రిక ) ఏప్రిల్ 20** కుప్పం మండలంలోని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కంటి రోగులకు హాయ్ మత సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు జగదీష్ బాబు శంకర నేత్రాలయ చెన్నై, అరవింద కృష్ణస్వామి సీఈవో వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కుప్పం రెస్కో చైర్మన్ విజయ్ ప్రతాప్ ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా కంటి రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కంటి రోగులకు ఉచిత కంటి ఆపరేషన్ల ద్వారా వెలుగుని ప్రసాదించిన శంకర్ నేత్రలయ, సాయి మాత సేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు జగదీష్ బాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో డిబిఎస్ డాక్టర్ అర్పిత, పదో వార్డ్ కౌన్సిలర్ హంస సోమశేఖర్, విష్ణు, భార్గవ్, సాయి మత సేవా ట్రస్ట్ జగదీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## చంద్ర బాబు నాయుడు జన్మ దిన వేడుకలు.



**బేతంచెర్ల ఏప్రిల్ 20 ( నందిపత్రిక )** బేతంచెర్ల పట్టణం నందుగల తెలుగు దేశం పార్టి కార్యాలయం నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు 76 వ జన్మ దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, కేక్ కట్ చేసి స్వీట్లు పంచు కున్నారు. సోమవారం నాడు టిడిపి బేతంచెర్ల మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మయూరి సుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ బొంబాయి జాకీర్,మేకల నాగరాజు, పి. రూబెన్, వార్డు కౌన్సిలర్లు రాంగోపాల్, రామాంజనేయులు మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగాసీఎం చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 20 నంది పత్రిక** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని 156 వ బూత్ ఇంచార్జ్ హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో 156 బూత్ కో ఇంచార్జ్ రాఘవేంద్ర ఆచారి, నర్సయ్య, శేఖర్, అశోక్, 157 బూత్ నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## యాగంటి, శ్రీ ఉమామహేశ్వర స్వామికి పల్లకి సేవ



**బనగానపల్లె ఏప్రిల్ 20నందిపత్రిక** యాగంటి దేవస్థానం నందు సోమవారం సందర్భముగా స్వామిఅమ్మవార్ల పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు ఆలయ కార్యనిర్వహణాధికారి డి.పాండురంగా రెడ్డి, ఆలయ చైర్మన్ బండి మౌళీశ్వర రెడ్డి, పాతపాడు మహేష్ రెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బనగానపల్లె అంటే బీసీ... బీసీ జనార్దన్ రెడ్డి అంటే అభివృద్ధి

### జరుగుతున్న అభివృద్ధిని చూసి అసంతృప్తి తో మాట్లాడుతున్నావ్ - మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి బీసీ జనార్దన్ రెడ్డి కౌంటర్




**బనగానపల్లె ఏప్రిల్ 20 నంది పత్రిక** బనగానపల్లె అంటే బీసీ.. బీసీ జనార్దన్ రెడ్డి అంటే అభివృద్ధి ఇది చూసి నీవు ఓర్వలేక అసంతృప్తితో మాట్లాడుతున్నావని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. సోమవారము ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఆదివారం నీవు జరిపిన విలేకరుల సమావేశం లో నీవు మాట్లాడుతూ నేను కబ్జా దారున్నని, రోడ్ల నిర్మాణంలో నాణ్యత లేకుండా కమిషన్ల కోసం రోడ్లు వేయిస్తున్నానని ఆరోపణ చేసావు. నీవు బనగానపల్లె లో జరుగుచున్న అభివృద్ధి ని చూసి జీర్ణించుకోలేక అసంతృప్తి తో మాట్లాడుతున్నావ్ ఇది నీకు తగదు. నేను చేబుతున్నా బనగానపల్లెలో గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి జరుగుచున్నది. రూ. 510 కోట్ల రూపాయలతో అండర్ డ్రైనేజీ వ్యవస్థ రూపుదిద్దుకుంటున్నది 2028 నాటికీ ఇది పూర్తి అయితే బనగానపల్లె ఒక ఆదర్శ పట్టణముగా మారుతుంది. బనగానపల్లె నియోజకవర్గంలో నాలుగు వైపులా ఆర్ అండ్ బి రోడ్లన్నీ బాగావుతున్నాయి ఇది నీవు తట్టుకోలేక పోతున్నావు అందుకే ఎదేదో మాట్లాడుతున్నావు అన్నారు.

**నేను జుర్రెరు వాగును ఆక్రమించానా?** ఇదిగో చూడు నేను కొన్నట్లు రెవెన్యూ అధికారులు ఇచ్చిన డాక్యుమెంట్. ఇందులో నేను 6మీటర్లు వదిలి వేసాను. కానీ నీవు అప్పటి తహసీల్దార్ అల్ఫ్రెడ్ ఇచ్చిన డాకుమెంట్ ను విలేకరుల ముందు చూయించారు. నేను నిన్ను గేట్ దాట లేవు అన్నానని నువు ఎదేదో అంటున్నావు నువ్వు ఎమ్మెల్యే గా ఉన్నపుడు నన్ను ఏమన్నావో ఒకసారి గుర్తుకు త్వరగా తెచ్చుకో నా బట్టలిప్పిస్తానని అన్నావు నీవు అన్నవాటి కంటే నేను ఎక్కువ మాట్లాడానా అని మాట్లాడారు. ఏది ఏమైనా అభివృద్ధి కి అందరు సహకరించాలని కోరారు. కార్యక్రమం లో టీడీపీ నాయకులు మహేశ్వరరెడ్డి,రాయలసీమ సలాం ఇతర నాయకులు పాల్గొన్నారు.

## బేతంచెర్ల లో పిఎం శ్రీ ఫుడ్ ఫెస్టివల్ ప్రోగ్రాం.



**బేతంచెర్ల ఏప్రిల్ 20 ( నందిపత్రిక ).** పి.ఎం .శ్రీ .ఫుడ్ ఫెస్టివల్లో భాగంగా సోమవారం జిల్లా పరిషత్ హై స్కూల్ (మెయిన్) బేతంచెర్ల నందు వైభవంగా ఎమ్ఈఓలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగినది. స్కూల్ హెడ్మాస్టర్ హరికృష్ణ ఈయొక్క ప్రోగ్రాంలో పాల్గొన్న విద్యార్థుల గురించి వివిధ రకములైన/ అనేక రకమైన భోజనాల తయారుచేసిన విద్యార్థుల గురించి, అందుకు కష్టపడిన సైన్స్ డిపార్ట్మెంట్ కు, సంబంధించిన ఉపాధ్యాయుల గురించి వివరించి వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. సైన్స్ సీనియర్ ఉపాధ్యాయులు సావిత్రమ్మ ప్రోగ్రామ్ ను ఆర్గనైజ్ చేశారు. విద్యార్థులు సుమారుగా 60 మందికి పైగా, తమ గృహములలో ఆ వివిధ రకములైన ఆహార పదార్థములను తయారు చేసుకొని,ఈయొక్క కాంపిటీషన్ నందు పాల్గొనడం, విద్యార్థుల ఉత్సాహానికి వెలకట్టలేనిది. ఆ యొక్క భోజనములను తిలకించిన ఉపాధ్యాయులు మరియు ఎంఈఓ లు అందరికీ కన్సోలేషన్ బహుమతులు ప్రకటించడం జరిగింది. ఇది ఇంత వైభవంగా నిర్వహించిన ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులకు ఎమ్ఈవోలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 27వినతులు.



**తిరుపతి బ్యూరో చీఫ్ ఏప్రిల్ 20నంది పత్రిక** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 27 వినతులు వచ్చాయని అదనపు కమిషనర్ శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో దయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 23మంది వినతులు సమర్పించగా, 4 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా మధురా నగర్, రాఘవేంద్ర నగర్ లోని వాకర్స్ వే పై జరుగుతున్న అందికారిక నిర్మాణాలను తొలగించాలని, ఆటో నగర్ లోని అంబేద్కర్ కాలనిలో నూతన కాలువ నిర్మించాలని, ఎమ్మార్ పల్లి వినాయక స్వామి గుడి వద్ద ఆక్రమణలు తొలగించలని, ఇందిరా మైదానం వద్ద ఇంకా టెంకాయల బండి తొలగించలేదని, న్యూ ఇందిరా నగర్ నందు త్రాగునీరు సరిగా రావడం లేదని, ఎల్. ఆర్. ఎస్ అప్రూవల్ చేయాలని, కోటకొమ్మల వీధిలోని అన్నమయ్య హోటల్ వలన ఇబ్బందిగా ఉంది పరిష్కరించాలని, డిఫెన్స్ కాలనిలో హోమ్ స్టే వారు చెత్త వేయడంతో అపరిశుభ్రంగా ఉంది పరిష్కరించాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపి ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.



# ప్లాస్టిక్ ప్లేట్స్ & ప్లాస్టిక్ గ్లాసులు ఉపయోగించ రాదు.

### స్టీల్ ప్లేట్స్ & స్టీల్ గ్లాసులు ఉపయోగించాలి.

### శ్రీ సరస్వతి శిశు మందిరం హై స్కూల్ సమితి కార్యదర్శి గుండా గోపాల్.




**బేతంచెర్ల ఏప్రిల్ 20 ( నందిపత్రిక ).** బేతంచెర్ల పట్టణం నందున్న శ్రీ సరస్వతి శిశు మందిరం ఉన్నత పాఠశాల నందు సోమవారం నాడు, శ్రీ సరస్వతీ శిశు మందిరం ఉన్నత పాఠశాల సమితి ప్రధాన కార్యదర్శి గుండా గోపాల్ మరియు కార్యదర్శి సముద్రాల మద్దులేటీ స్వామి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గుండా గోపాల్, సముద్రాల మద్దులేటీ స్వామిలు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు అలాగే ప్రజానీకము తో పాటు, మన మందరమూ కూడా పర్యావరణానికి హాని కలిగించి, మానవ మనుగడకు హాని కలిగించే,వివిధ రకాల ప్లాస్టిక్ బ్యాగులతో పాటు, ప్లాస్టిక్ ప్లేట్లను,ప్లాస్టిక్ గ్లాసులను ఉపయోగించ రాదని వారు తెలిపారు. అందులకు ప్రత్యామ్న్యాయంగా స్టీల్ ప్లేట్స్, స్టీల్ గ్లాసులను ఉపయోగించ వలయునని వారు తెలిపారు. బేతంచెర్ల రోటరీ క్లబ్ వారు శ్రీ సరస్వతీ ఉన్నత పాఠశాలకు 100 స్టీల్ ప్లేట్లను మరియు 100 స్టీల్ గ్లాసులను, ఔదార్యాముతో ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రసిడెంట్ గుండా అశ్వర్థ నారాయణ, రోటరీ క్లబ్ గవర్నర్ సత్తార్ హాజీ, కార్యదర్శి రాజేష్ కుమార్, మగ్బుల్, వీరారెడ్డి, భద్రారెడ్డి, పాఠశాల కమిటి వైస్ ప్రసిడెంట్ ఎం మధు మోహన్ రెడ్డి, ట్రెజరర్ అనుముల మాణిక్యం శెట్టి, కమిటి మెంబర్ లక్ష్మి నారాయణ, కందగడ్డల రామ్మూర్తి, సుబ్రహ్మణ్యం,ఎ.సురేష్ బాబు (ఎల్ఐసి) ,శ్రీ సరస్వతీ శిశు మందిరం ఉన్నత పాఠశాల ప్రధాన ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ విద్యార్థిని విద్యార్థులు, ఊధ్యాయులు కృతజ్ఞతాభి వందనములు తెలియజేశారు.

# ఆర్ ఎస్ రంగాపురంలో శ్రీ బసవేశ్వర జయంతి.

### ఘనంగా నిర్వహించిన వీర శైవ లింగాయత్ లు.



**బేతంచెర్ల ఏప్రిల్ 20 ( నందిపత్రిక).** బేతంచర్ల మండలం లోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలోగల విరక్తి మఠం నందు, వీరశైవ లింగాయత్ వారు శ్రీ బసవేశ్వరస్వామి 895 వ జయంతిని ఉదయం అభిషేకములు, కుంకుమార్చనలు మరియుపూజా కార్యక్రమాలు చాలా ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ పెద్దలు జంగం మల్లికార్జున స్వామి,ఆకుల యాగంటయ్య, టీచర్ మల్లికార్జున,అవుకు నాగార్జున,యర్రగుంట్ల విశ్వనాథప్ప, మరియు వీరశైవ లింగాయత్ లు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## పోరుమామిళ్లలో పెట్రోల్ కొరత తీవ్రం వాహనదారులకు ఇబ్బందులు



**పోరుమామిళ్ల ఏప్రిల్20** వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలో పెట్రోల్ కొరత రోజురోజుకు తీవ్రంగా మారుతోంది. రెండు రోజులుగా పెట్రోల్ బంకుల్లో సరఫరా సరిగా లేకపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర పనుల కోసం బయటకు వెళ్లాల్సిన వారు కూడా బంకుల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. పట్టణంలోని ఎస్ఆర్ పెట్రోల్ పంపుల్లో ఆన్లైన్ సమస్య కారణంగా ఇంధన సరఫరా నిలిచిపోయినట్లు యాజమాన్యం చెబుతోంది. మరోవైపు హెచ్పీ పెట్రోల్ పంప్‌లో పూర్తిగా స్టాక్ లేకపోవడంతో వాహనదారులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. "ఇవాళ వస్తుందిడ రేపు వస్తుందిడ" అంటూ పంప్ యాజమాన్యం చెబుతున్నప్పటికీ, పరిస్థితిలో మాత్రం మార్పు కనిపించడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది అయితే ఇతర ప్రాంతాలకు వెళ్లి ఇంధనం తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ కొరత ప్రభావం రవాణాపై కూడా పడుతోంది. పాల ఆటోలు, బైక్‌లు, కార్లు నడవకపోవడంతో విద్యార్థులు, . ఉద్యోగులు తమ గమ్యస్థానాలకు చేరుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారు. ఇంధన సరఫరా ఎప్పుడు సాధారణ స్థితికి వస్తుందో స్పష్టత లేకపోవడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



# నంద్యాలలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76 వ జన్మదిన వేడుకలు

**76 కేజీల భారీ కేక్ కట్ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమాలతో సందడి**

**ఆటో నగర్ అసోసియేషన్ అధ్యక్షులు జాకీర్ టీం అందించిన 76 కేజీల భారీకేకు.**

**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 20 ( నంది పత్రిక )** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి 76 వ పుట్టినరోజు వేడుకలు నంద్యాల పట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. స్థానిక మంత్రి గారి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సంబరాల్లో రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి, టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు, తులసి రెడ్డి, జిల్లెల్ల శ్రీరాములు, యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, డాక్టర్ బాబాన్ ముఖ్య అతిథిలుగా పాల్గొని, పార్టీ శ్రేణుల మధ్య 76 కేజీల భారీ కేక్ కట్ చేశారు. యువత, పార్టీ కార్యకర్తల ఉత్సాహం మధ్య రక్తదాన శిబిరాన్ని మంత్రి ఫరూక్ ప్రారంభించారు. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బెడ్ ను పంపిణీ చేసి వారి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. పార్టీ కార్యాలయం వద్ద కార్యకర్తలకు, అభిమానులకు మధ్యాహ్నం భారీ విందు ఏర్పాటు చేయగా, పేదల కోసం ప్రత్యేకంగా నంద్యాల ప్రభుత్వ ఆస్పటల్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు గారు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ మసీదులు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ అపర చాణక్యుడు, విజన్ ఉన్న నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు 76వ వసంతంలోకి అడుగుపెట్టడం మనందరికీ గర్వకారణం అన్నారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ధ్యేయంగా ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని . సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలోనూ, రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంలోనూ ఆయనకు ఆయనే సాటి అని కొనియాడారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధికి చంద్రబాబు గారు ఎల్లప్పుడూ పెద్దపీట వేశారని . ఆయన నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని . పార్టీ కార్యకర్తలే చంద్రబాబు గారికి కొండంత అండ అన్నారు . ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## సమస్యల సాధనకు ఉపాధ్యాయులారా ఏకంకండి... పి ర్ టి యు

**బనగానపల్లె ఏప్రిల్ 20నందిపత్రిక** గతకొన్ని సంవత్సరాలనుండి అపరిష్కృతంగాఉన్న మన సమస్యల సాధనకు మనమంతా ఏకం కావాలని పిర్ టి యు పిలుపునిచ్చింది. సోమవారం అధ్యక్షులు ఒక ప్రకటన విడుదల చేసారు.సమస్యల సాధనలో ఎప్పుడు ధర్నా చెయ్యాలోఎప్పుడు టెంట్ వెయ్యాలోఎప్పుడు రోడ్డెక్కాలో పిర్ టియు కు కి తెలుసని పి ఆర్ టి యు టెంట్ వేసిందంటే ప్రభుత్వం ఆలోచనలో పడాల్సిందే రోడ్డెక్కిందంటే ఉపాధ్యాయుల సమస్యల సాధనలో ఉన్న అడ్డు తొలగాల్సిందే గర్జించిందూటే యంత్రాంగం తర్జన భర్జన పడుతూ ఒక్కొక్క సమస్య క్లియర్ చెయ్యాల్సిందే అయితే ఇవన్నీ జరగాలంటే మీ చేయి కలపాలి మీ కాలు కదపాలి ఇంకేం ఆలోచించొద్దు గురువులారా ఇది మనకోసం మన గురుతర బాధ్యత 21 మంగళవారం సెలవు పెట్టి నంద్యాల జిల్లా కలెక్టరేట్ కి రండి 25 శనివారం ఛలో విజయవాడ రండి మన సమస్యల సాధనకు ఏకమై పోరాడుదామని పేర్కొన్నారు.

## వేరు వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి.





**శిరివెళ్ల : (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని ఆయా గ్రామాల పరిధిలో సోమవారం ఉదయం జరిగిన వేరువేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందినట్లు శిరివెళ్ల పోలీసులు తెలిపారు యర్రగుంట్ల గ్రామంలోని ఉషోదయ హై స్కూల్ ఎదురుగా ఎన్ హెచ్ 40 హైవే పై రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొనడం వల్ల ఒకరికి గాయాలు కాగా మరొక వ్యక్తి తుది శ్వాస వదిలినట్లు పేర్కొన్నారు.అవుకు మండలం మెట్టుపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు (49) మృతి చెందినట్లు పేర్కొన్నారు. వెంటర్నరీ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం చేస్తాడని ప్రస్తుతం కడప జిల్లా జమ్మలమడుగు దగ్గర గల తాళ్ళామాపురం గ్రామంలో వెటీరినరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ గా ఉద్యోగం చేస్తున్నట్లు హోండా షైన్ మోటార్ సైకల్ ను యర్రగుంట్ల గ్రామానికి ఒక వ్యక్తి రాంగ్ రూట్లో అతి వేగంగా అజాగ్రత్తగా నడుపుతూ యు టర్న్ తీసుకుంటూ డీ కొట్టడం వల్ల ప్రమాదం జరిగిందని తెలియజేశారు మృతదేహాన్ని పంచనామా నిమిత్తం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి మృతుడి భార్య కళావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే శిరివెళ్ల మండలం వెంకటాపురం గ్రామానికి చెందినటువంటి మదు అనువ్యక్తి తలకు బలమైన గాయాలు తగిలి మృతి చెందినట్లు మృతికి గల కారణాలను విచారిస్తున్నట్లు శిరివెళ్ల పోలీసులు తెలిపారు.

## శాంతిపురం మండలంలో నంజంపేట గ్రామం దళితులపై అగ్రకుల దాడి న్యాయం చేయండి ప్రభువా అంటున్న దళితులు



**కుప్పం, (నంది పత్రిక) ఏప్రిల్ 20 :** నంజంపేట దీపోత్సవం సందర్భంగా జరిగిన కబడ్డీ టోర్నమెంట్ లో అదే గ్రామానికి చెందిన మునెప్ప కుమారుడు కిరణ్ రాజేశ్ ఎస్ సి మాల మరియు ఆగ్రామానికి చెందిన శ్రీరాములు కుమారుడు ప్రవీణ్ (బిసి) ఆటకి సంబందించి వివాదం ఏర్పడింది ఇరువురి మధ్య స్వల్ప సంఘర్షణ జరిగింది తర్వాత అదేరోజు రాత్రి 11గంటలకి సదరు శ్రీరాములు భార్య అనిత వారి అన్నదమ్ములతోకలిసి 45మంది నిద్రిస్తున్నకిరణ్ కుటుంబం పై విచక్షణ రహితం గా దాడి చేశారు ఐతే పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాము తమకు న్యాయం జరగక పోగా తిరిగి రామ కుప్పం మాజీ మార్కెట్ ఛైర్మెన్ లలిత మురగేష్ పైన సంబంధం లేనటువంటి ఈ కేసులో పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసి కేసు కేసు కట్టడం జరిగింది నిజంగా తన యొక్క ప్రమేయం ఉంది అంటే పూర్వ పరాలనువిచారించి కేసు కట్టడం మంచిదని తను వైసీపీ పార్టీ కి చెందిన వ్యక్తని కక్ష్య కట్టి శిక్షలు వేయటం మంచిది కాదని దయచేసి న్యాయం ఎటువైపు ఉంటే అటు వైపు గా పోలీస్వారు నిర్ణయం తీసుకుని న్యాయం చేయాలని కోరుకుంటున్నాం

## సతీష్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్20 నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు భూమా కుటుంబానికి అత్యంత సన్నిహిత అనుచరుడు పాశం సతీష్ కుమార్ యాదవ్ ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా స్థానికం తీవ్ర విషాదాన్ని కలిగించింది.. సతీష్ కుమార్ యాదవ్ మృతి పట్ల పార్టీ నాయకులు గ్రామస్తులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.సతీష్ మరణించిన రోజున ఇతర కారణాలవల్ల అందుబాటులో లేకపోయినా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సోమవారం నాడు ఆళ్లగడ్డ మండలం మిట్టపల్లి గ్రామానికి చేరుకొని మృతిడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ సతీష్ పార్టీకి నిబద్ధతో సేవలందించిన వ్యక్తిని ఆయన చనిపోవడం పార్టీకి తీరని లోటని ఈ కష్టకాలంలో వారి కుటుంబానికి టిడిపి పార్టీ భూమా కుటుంబం ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయని ఆమె భరోసా ఇచ్చారు. మృతుడి కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. టిడిపి మండల కన్వీనర్ శీలం హరి కుమార్ రెడ్డి నాగేశ్వరావు యాదవ్,, టిడిపి నాయకులు, కార్యకర్తలు, భూమా అభిమానులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి 16 మందికి 7, 91,825 రూపాయల చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే అఖిలప్రియ



**చాగలమర్రి ఏప్రిల్ 20 నంది పత్రిక** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం ఆదుకుంటుందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. సోమవారం నాడు చాగలమర్రిలో ప్రభుత్వం ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని 16 మందికి 7 లక్షల 91 వేల, 825 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం మన ప్రభుత్వం అని ప్రజల సంక్షేమమే దృష్టిలో పెట్టుకొని పనిచేస్తున్న ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకుడు అన్సర్ భాష, నరసింహారెడ్డి, చల్ల నాగరాజు యాదవ్, జెట్టి నాగరాజు, తాసిల్దారు ఫణీంద్రుడు, ఎంపీడీవో తాహిర్ హుస్సేన్, డిప్యూటీ ఎంపీడీవో తారకేశ్వరి, డిప్యూటీ తాసిల్దార్ విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు

## పిల్లల భద్రతపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

**చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదాలకు దారి**

**శిరివెళ్ళ మండల ఎస్సై బి. మధుసూదన**



**శిరివెళ్ళ : (నంది పత్రిక)** వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో పాఠశాలలకు సెలవులు ప్రారంభం కావడంతో పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని శిరివెళ్ళ మండల సబ్ ఇన్స్పెక్టర్ బి. మధుసూదన సూచించారు. సెలవుల సమయంలో పిల్లలు ఎక్కువ సమయం బయట గడిపే అవకాశముండడంతో ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు తలెత్తవచ్చని ఆయన హెచ్చరించారు. చెరువులు , కాలువలు , బావులు వంటి నీటి ప్రదేశాల వద్ద ఈతలకు వెళ్లకుండా పిల్లలను కట్టడి చేయాలని , ఈత రాని పిల్లలు నీటిలోకి దిగితే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని తెలిపారు. చిన్న వయస్సులోనే పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం ప్రమాదకరమని , వాహనాలు నడపడానికి అనుమతించవద్దని తల్లిదండ్రులకు సూచించారు.వేసవి తీవ్రత దృష్ట్యా మధ్యాహ్న సమయంలో బయట తిరగకుండా , ఇంటి వద్దే ఉండేలా చూడాలని , తగినంత నీరు మరియు పానీయాలు తీసుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అపరిచిత వ్యక్తులతో వెళ్లకుండా పిల్లలకు అవగాహన కల్పించడంతో పాటు , ఎక్కడికి వెళ్తున్నారో తల్లిదండ్రులకు తెలియజేసే అలవాటు పెంపొందించాలని చెప్పారు. పిల్లల భద్రతలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని , చిన్నపాటి నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని ఎస్సై బి. మధుసూదన స్పష్టం చేశారు. అప్రమత్తంగా ఉండి పిల్లలపై కంటివిప్పి ఉంచితేనే సురక్షితమైన సెలవులు గడపగలమని తెలిపారు.

## భూములు బహిరంగ కౌలు వేలం పాట



**కొత్తపల్లి - నంది పత్రిక:** మండలంకేంద్రంలో కొత్తపల్లి గ్రామంలో వెలసియున్న శ్రీ పార్వతీ దేవి సమేత శ్రీ తాండవ మల్లేశ్వరస్వామి దేవస్థానము మరియు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం రెండు ఆలయాలకు సంబంధించిన భూములు బహిరంగ కౌలు వేలంపాట వేయనున్నట్లు ఈవో యం.కార్తిక్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు ఆలయాలకు సంబంధించిన మొత్తం పొలం 58 ఎకరాలు కౌలు వేలం పాట వేయడం జరుగుతుందని ఈవో పేర్కొన్నారు. ఈ నెల 22.04.2026 బుధవారం రోజున ఉదయం 10.గంటల సమయానికి ఆలయం గ్రామ పెద్దల గ్రామ ప్రజల సమక్షంలో భూములు బహిరంగ కౌలు వేలము జరుగుతుందని పాల్గొనవలసిన రైతులు సొమ్మును చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చున్నారు

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను మర్యాదపూర్వకంగా కలిసిన డి.ఎస్.పి



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 20 నంది పత్రిక** ఆళ్లగడ్డ తాలూకాకు నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన డిఎస్పి ఏ శ్రీనివాసరావు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాని అందజేసే కృతజ్ఞతలు తెలిపారు డీఎస్పీగా పదవి బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావు కు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అనంతరం వారిరువురూ నియోజకవర్గ సంబందించిన పలు విషయాలపై చర్చించారు.

## ఇంద్రనగర్‌లో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి పదవ వార్షికోత్సవం

**సాయంత్రం ఊరేగింపుతో భారీగా తరలివచ్చిన జనం**

**ఆలయ అర్చకులు రంగనాథ చార్యులు పూజలు నిర్వహించడం జరిగినది**



**నంది పత్రిక ఆదోని ప్రతినిధి :** ఆదోని పట్టణంలోని ఇంద్రనగర్ ఉప్పర వీధిలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ పదవ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించగా, స్వామివారి కళ్యాణం విశేషంగా ఆకట్టుకుంది. కాలనిలో పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ అధ్యక్షుడు రాముడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యక్షుడు ఈరన్న, సెక్రటరీ ఉల్లూరు శ్రీనివాసులు, ట్రెజరర్ శాంతమూర్తి నాగేంద్ర, నరసింగప్ప తదితర కమిటీ సభ్యులు ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం, తీర్థప్రసాదాల పంపిణీ సక్రమంగా చేపట్టారు.ఇందులో భాగంగా భగీరథ యూత్ సభ్యులు రాజశేఖర్, విజయ్, శ్రీనివాసులు, రంగా తదితరులు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. వారి సేవాభావం భక్తులను ఆకట్టుకుంది. సాయంత్రం స్వామివారి ఊరేగింపు కార్యక్రమం భక్తిరసభరితంగా సాగింది. వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి విగ్రహాన్ని ఊరంతా ప్రదక్షిణగా తీసుకెళ్లగా, గ్రామ ప్రజలు హారతులు పట్టి స్వాగతం పలికారు. మొత్తం కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది.

## శిరివెళ్ళ లో ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

**చంద్రబాబు నాయకత్వాన్ని కొనియాడిన యామ గురప్ప**



**శిరివెళ్ళ :(నంది పత్రిక)** సిరివెళ్ల మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీనియర్ నేత , మాజీ జడ్పీటీసీ యామ గురప్ప ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. స్థానిక టిడిపి నేతలతో కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొంటూ నారా చంద్రబాబు నాయుడుకు బర్త్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా యామ గురప్ప మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తోందని , ప్రజా సంక్షేమం పట్ల ఆయన కట్టుబాటును కొనియాడారు. పార్టీ పటిష్టతకు ఆయన చేసిన కృషి , తన అనుభవంతో స్థానిక నాయకత్వాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చే విధానం ప్రత్యేకంగా నిలిచిందని తెలిపారు.పార్టీ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేయాలని గురప్ప అందరికీ పిలుపునిచ్చారు. ఈ వేడుకలకు స్థానిక టీడీపీ నేతలు సగ్గేల నాగ లింగమయ్య , పెద్దరాజులు , బ్రహ్మయ్య , సల్లా గోపాల్ , యామ కృష్ణ , లింగమయ్య , పార్టీ కార్యకర్తలు భాష , మద్దిలేటి , గౌడ్ , పెద్ద సంఖ్యలో అభిమానులు హాజరయ్యారు.

## ఘనంగా సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుక



**బనగానపల్లె ఏప్రిల్ 20 నంది పత్రిక** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకను బనగానపల్లె లో రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ను కట్ చేసి మిఠాయిని పంచారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఒక విజనరీ కలిగిన నేత మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని ఆయన రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే వ్యక్తని రాష్ట్ర అభివృద్ధి జరిగితే భావితరాలకు రాష్ట్రము ఒక దిక్సూచిలా ఉంటుందని ఆయన భావిస్తారని అందుకే అహర్నిశలు రాష్ట్రం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అదేవిదంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమ పడుతున్నారన్నారు ముఖ్యమంత్రి మరింత ఆయుష్షుతో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు

## అలుపెరగని దార్శనికుడికి జన్మదిన శుభాకాంక్షలు



**సిరివెళ్ల (నంది పత్రిక)** తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన ధీశాలి గౌరవ ముఖ్యమంత్రివర్యులు మన ప్రియతమ నాయకుడు ప్రజారాజధాని అమరావతి నిర్మాణ శిల్పి, రాష్ట్రాభివృద్ధికి మార్గదర్శి, ఐటీ నుంచి క్వాంటం దిశగా దూసుకెళ్లే విజనరీ లీడర్, పాలనలో పరిణతి, ప్రగతి, పారదర్శకతకు ప్రతీక, తెలుగు దేశం కార్యకర్తల గుండె చప్పుడు.ప్రపంచ తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు, తెలియజేసిన మహాదేవపురం టిడిపి యూత్ లీడర్ డి చిన్న. ఈ సందర్భంగా చిన్న మాట్లాడుతూ రాజకీయాల్లో విజయం అవకాశంతో కాదు, ఆ అవకాశాన్ని సృష్టించుకునే సాహసంతోనే సాధ్యమని నిరూపించిన గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఒక విద్యార్థి సంఘం నాయకుడుగా ఉంటూ తెలుగుదేశం పార్టీ కష్టసమయంలో ఉన్నా కూడా వెనకడుగు వేయకుండా 1978లో చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా గెలిచి తన సత్తా చాటి కేవలం రెండేళ్లలోనే మంత్రి స్థాయికి ఎదిగి రాజకీయ నేపథ్యం లేకపోయినా పట్టుదలతో అగ్రస్థానానికి చేరుకోవచ్చని నేటి యువతకు ఆదర్శంగా నిలిచి, సంక్షోభాన్ని సైతం అవకాశంగా మార్చుకున్న ఆయన ప్రస్థానం, భారత రాజకీయ చరిత్రలో ఒక చెరగని అధ్యాయమని చిన్నా తెలిపారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 106 ఫిర్యాదులు...

## విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం......

## జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్.

**నంద్యాల క్రైం, ఏప్రిల్20(నంది పత్రిక):–** నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 20–04–2026) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపిఎస్ గారు ఫిర్యాదిదారుల నుంచి 106 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ గారు స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు.



**ఫిర్యాదులలో కొన్ని....** 1).నంద్యాల కు చెందిన భవనాసి సత్యం మా గూడెనకు వచ్చి 60 నెలలు డబ్బులు కడితే నంద్యాలలో మీకు ఫ్లాట్స్ రిజిస్ట్రేషన్ చేసి ఇస్తానని నమ్మించి మొత్తం డబ్బులు కట్టిన తర్వాత రిజిస్ట్రేషన్ చేయకుండా బెదిరిస్తున్నాడని నాకు న్యాయం చేయండని శిరివెళ్ల మండలం పచ్చర్ల గూడెం కు చెందిన జమ్మన్న జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు. 2).బేతంచెర్ల మండలం కొలుములపల్లి గ్రామంలో నాకు వారసత్వపు నుంచి సంక్రమించిన పొలంనకు వెళ్లకుండా కొంతమంది వ్యక్తులు రస్తా పూడ్చి అడ్డంకులు కలగజేస్తున్నాడని నాకు న్యాయం చేయండని కొలుములపల్లి గ్రామానికి చెందిన రామిరెడ్డి జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు. 3).నంద్యాల పట్టణం నూనెపల్లె గ్రామంలోని నా ఆస్తి విషయంలో నన్ను మోసం చేసిన శివనాగిరెడ్డి, గోపాల్, క్రాంతి కుమార్ లపై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయండని కోవెలకుంట్ల పట్టణం గాంధీనగర్ కు చెందిన వసుధరాణి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

# రీ-ఓపెన్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి త్వరిత పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాలు

## పీజీఆర్ఎస్ వేదికగా ప్రజా సమస్యల స్వీకరణ - 230 అర్జీలు నమోదు

## పెండింగ్ దరఖాస్తులపై వేగవంత చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 20(నంది పత్రిక):–** ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి రీ-ఓపెన్ అయిన దరఖాస్తులను ప్రత్యేక శ్రద్ధతో త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో రాము నాయక్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించి రీ-ఓపెన్ చేసిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యలపై సరైన ఎండార్స్‌మెంట్ ఇవ్వకపోతే ప్రభుత్వం దానిని తీవ్రంగా పరిగణిస్తుందని హెచ్చరించారు. ప్రతి దరఖాస్తును బాధ్యతాయుతంగా పరిశీలించి, సమగ్రంగా నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో మొత్తం 5,283 దరఖాస్తులు రీ-ఓపెన్ చేయబడగా, వాటిలో 4,919 దరఖాస్తులు పరిష్కరించబడ్డాయని, ఇంకా 364 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల విషయంలో సంబంధిత అర్జీదారులతో సంప్రదించి తక్షణమే పరిష్కారం చూపాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి కార్యాలయం పరిధిలో 167 దరఖాస్తులు రీ-ఓపెన్ కాగా, వాటిలో 161 పరిష్కరించబడ్డాయన్నారు, ఇంకా 6 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, అలాగే ఉప ముఖ్యమంత్రి కార్యాలయం పరిధిలో 26 దరఖాస్తులు రీ-ఓపెన్ కాగా, వాటిలో 25 పరిష్కరించబడి, 1 దరఖాస్తు పెండింగ్‌లో ఉందని తెలిపారు.

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 162 దరఖాస్తుల స్వీకరణ**భూ సంబంధిత సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించే అవకాశముందని పేర్కొన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 162 దరఖాస్తులు స్వీకరించగా, వాటిలో రెవెన్యూ మరియు గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 6, అడంగల్ సవరణలకు సంబంధించినవి 27, చుక్కల భూముల క్రమబద్ధీకరణ మరియు 22–ఎ భూములకు సంబంధించినవి 28, అసైన్డ్ భూములు మరియు భూ ఆక్రమణలకు సంబంధించినవి 25, రెవెన్యూ కోర్టు విచారణలు/ఆర్ఓఆర్‌కు సంబంధించినవి 22, సర్వే మరియు రీ-సర్వేలకు సంబంధించినవి 51, దేవాదాయ మరియు వక్ఫ్ భూములకు సంబంధించినవి 3 దరఖాస్తులు ఉన్నాయని వివరించారు.

**పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన ప్రజా సమస్యలు** 1) చాగలమర్రి మండలం ముత్యాలపాడు గ్రామానికి చెందిన ఉలవపల్లె సంజీవ రాయుడు, సర్వే నెంబర్ 416లో ఉన్న 0.75 సెంట్ల తన భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

2) నంద్యాల మండలం లోని ఓ గ్రామానికి చెందిన గుంతమల్ల శ్రీదేవి, తనకు కాళ్లు-చేతులు సరిగా పనిచేయక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

3) నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూరు గ్రామానికి చెందిన మల్ల నూరుద్దీన్, సర్వే నెంబర్ 150లోని 2.56 ఎకరాల భూమి తన పేరుపై ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఒక్కసారైనా అన్నదాత సుఖీభవ పథకం కింద ఆర్థిక సహాయం అందలేదని జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. 4) నందికొట్కూరు మండలం కాకనూరు గ్రామానికి చెందిన పెరుమాళ్ల రాజు, సర్వే నెంబర్ 1150లోని 1.50 ఎకరాల భూమిని గత పది సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, ఆ భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి పాసుబుక్కులు మంజూరు చేయించాలని జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

# బసవేశ్వరుల ఆలోచనలు ఆచరణలో పెట్టాలి

## సౌభ్రాతృత్వం, సమానత్వం కోసం బసవేశ్వరుల బోధనలు

## కలెక్టరేట్‌లో బసవేశ్వరుల 893వ జయంతి వేడుకలు



**నంద్యాల బ్యూరో , ఏప్రిల్ 20(నంది పత్రిక):–** బసవేశ్వరుల ఆలోచనలను ఆచరణలో అమలు చేసి సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం వంటి విలువలను కాపాడాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన మహాత్మా బసవేశ్వరుల 893వ జయంతి వేడుకల సందర్భంగా, ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాల అర్పించి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మహాత్మా బసవేశ్వరుల 893వ జయంతి వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. బసవన్నగా ప్రసిద్ధి చెందిన బసవేశ్వరులు 12వ శతాబ్దానికి చెందిన మహనీయ సామాజిక సంస్కర్త, తాత్వికుడు, సమానత్వ వాదిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో జన్మించిన బసవేశ్వరులు కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడుతూ, స్త్రీ పురుష సమానత్వాన్ని ప్రోత్సహించారని కలెక్టర్ తెలిపారు. సమాజంలో సమాన హక్కులు, న్యాయం, ధర్మం స్థాపన కోసం ఆయన చేసిన కృషి అపారమైందన్నారు. తన సాహిత్య కవిత్వం ద్వారా సాధారణ ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా ఉన్నతమైన ఆలోచనలను వ్యాప్తి చేశారని ఆమె తెలిపారు. బసవేశ్వరులు స్థాపించిన లింగాయత సంప్రదాయం నేటికీ విశేషంగా అనుసరించబడుతోందన్నారు. కర్ణాటకలోని బీజాపూర్ ప్రాంతం నుంచి భక్తులు శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనార్థం పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారని కలెక్టర్ తెలిపారు. తెలుగు సాహిత్యంలో ప్రముఖ స్థానాన్ని సంపాదించిన పాల్కురికి సోమనాథుడు, బసవేశ్వరుల చరిత్రను "బసవ పురాణం" ద్వారా ప్రజల్లో విస్తృతంగా పరిచయం చేశారన్నారు. ద్విపద ఛందస్సులో రచనలు చేసిన ఈయన ప్రజాకవిగా పేరుపొందారన్నారు. అదేవిధంగా "మల్లికార్జున పండితారాధ్య చరిత్ర" వంటి గ్రంథాలను రచించి ఆధ్యాత్మిక, సాహిత్య రంగాలకు సేవలందించారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, జిల్లా టూరిజం అధికారి కె విజయలక్ష్మి జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతర కృషివలుడు సీఎం చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 21 నంది పత్రిక** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం నాడు పట్టణంలోని అన్నా క్యాంటీన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొని సీఎం జన్మదిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు వయస్సు 76దాటిన ప్రజల సంక్షేమము అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో అన్న క్యాంటీన్లు మూసి వేయడం వల్ల పేద ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్లు ప్రారంభమై ప్రజలకు అందుబాటులోకి రావడం ఆనందదాయకమన్నారు. సేవలందిస్తున్న సీఎం కు కృతజ్ఞతలు సీఎం నిండు నూరేళ్లు ఆయువు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు అక్కడ చేరుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అన్న క్యాంటీన్లో స్వయంగా అన్నాన్ని వడ్డించారు. అన్న క్యాంటీన్లో భోజనం చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి కిషోర్. శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ హుస్సేన్ బాషా, బాలస్వామి, మండల టిడిపి కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి నాగాంజనేయులు, శేఖర్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు భూమా అభిమానులు పాల్గొన్నారు.



# వైభవంగా బొడ్రాళ్ల ప్రతిష్ఠాపన



**మహానంది,ఏప్రిల్ 20 (నంది పత్రిక):–** మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో బొడ్రాళ్ళ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. సోమవారం ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు గణపతి పూజ, పుణ్యాహవాచనం తదితర శాస్త్రోక్త కార్యక్రమాలు పూర్తి చేశారు. ఈ వేడుకలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కుల పెద్దలతో పాటు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# మహానందిలో ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**మహానంది,ఏప్రిల్ 20 (నంది పత్రిక):–** మహానందిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం కూటమి నేతల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడు కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఒకరికొకరు తినిపించుకున్నారు. జై చంద్రబాబు నాయుడు అంటూ నినాదాలు చేశారు. వారు మాట్లాడుతూ.., రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ పురోగతికి చేసిన కృషిని గుర్తు చేశారు. దూరదృష్టి, పరిపాలనా నైపుణ్యం, సాంకేతికతకు ప్రాధాన్యం ఇవ్వడం వంటి లక్షణాలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉందంటే అది చంద్రబాబు పాలనే అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, మండల కన్వీనర్ కంచర్ల శివయ్య, మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ భాష్యం రాముడు గౌడ్, టిడిపి నాయకులు రవి స్వామి, పాశం శ్రీనివాసులు, ఉమాదేవి, క్రాంతి కుమార్ యాదవ్,ఉల్లి మధు,హరి ప్రసాద్ రెడ్డి,గంగిశెట్టి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**కొత్తపల్లి – నంది పత్రిక :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76 జన్మదిన వేడుకలను ఘనంగా టిడిపి మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ నారపు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలకేంద్రంలోనీ బస్టాండ్ ఆవరణలో టిడిపి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుని సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు 76వ వసంతంలోకి అడుగుపెట్టడం మనందరికీ గర్వకారణం అన్నారు .రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ధ్యేయంగా ఆయన నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలోనూ, రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంలోనూ ఆయనకు ఆయనే సాటి అని కొనియాడారు.నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని . పార్టీ కార్యకర్తలే చంద్రబాబు కి కొండంత అండ అన్నారు. ఈ కార్యక్రమంలో నాగంపల్లి సొసైటీ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, కో క్లస్టర్ ఇంచార్జ్ అమర్నాథ్ యాదవ్, టిడిపి నాయకులు మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# మద్యం అక్రమాలకు తావులేకుండా ఉండేందుకే సురక్ష యాప్ : ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ హనుమంత రావు

## నందికొట్కూరు లో ఆకస్మిక దాడులు నిర్వహించిన ఎక్సైజ్ శాఖ అధికారులు



**నందికొట్కూరు ఏప్రిల్ 20, (నంది పత్రిక ):** మద్యం అక్రమాలకు తావులేకుండా ఉండేందుకే ఎక్సైజ్ శాఖ సురక్ష యాప్ ను వాడుకోవాలని ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ హనుమంత రావు అన్నారు. సోమవారం నందికొట్కూరు లో ఉన్న మద్యం దుకాణాలను నంద్యాల జిల్లా ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మద్యం దుకాణాలను పరిశీలించారు. అనంతరం మద్యం దుకాణానికి వచ్చే కస్టమర్లకు వారి మొబైల్ లో ఎక్సైజ్ శాఖ సురక్ష యాప్ ను ఇంస్టాల్ చేసుకోవాలన్నారు. యాప్ పై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ సురక్ష యాప్ వల్ల మద్యం ఎక్కడ నుండి వచ్చింది, ఏ షాప్ నుండి వచ్చింది అనేది పూర్తి సమాచారం క్యూ ఆర్ కోడ్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. నకిలీ మద్యం గుర్తించేందుకు ఈ యాప్ ఎంతో ఉపయోగకరమన్నారు. 21 ఏళ్ళ లోపు యువకులకు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో సీఐ జయరామ్ నాయుడు, ఎస్ ఐ జగ్రపూళ్ళ, సిబ్బంది పాల్గొన్నారు..

# విద్యార్థుల సంఖ్యను పెంచేలా కృషి చేయాలి

## - ఎంఈఓ నాగరాజు



**కొత్తపల్లి – నంది పత్రిక :** ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ నాగరాజు సూచించారు. సోమవారం మండల పరిధిలోని శివపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామంలో బడి పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో రానున్న రోజులలో ప్రభుత్వ పాఠశాలల లో చదివిన విద్యార్థులకే అధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. తల్లి తండ్రి ఆలోచించి పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం సహకరించాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలలో నిర్వహించే కార్యక్రమాలు, అమలవుతున్న ప్రభుత్వ పథకాల పాంప్లెట్లను విద్యార్థులకు, తల్లిదండ్రులకు పంపిణీ చేశారు

# భూమా కుటుంబం అండగా ఉంటుంది... ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ..

## ఆర్కే రామ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**చాగలమర్రి ఏప్రిల్ 20 నంది పత్రిక** సీనియర్ తెలుగుదేశం నాయకుడు భూమా కుటుంబ అనుచరుడు ఆర్కే రామ్ ఇటీవల మృతి చెందడం జరిగింది. చనిపోయిన సమయానికి అందుబాటులో లేకపోవడంతో సోమవారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చాగలమర్రి కి చేరుకొని ఆర్కె రామ్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎల్లవేళలా భూమా కుటుంబం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈమె వెంట అన్సర్ భాష మౌలాలి, నాగరాజు యాదవ్, జెట్టి నాగరాజు, తదితరులు ఉన్నారు.

# సుదర్శన్ సర్జికల్ క్యాన్సర్ కేర్ క్లినిక్ ప్రారంభోత్సవం



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 20 . (నంది పత్రిక ):**నంద్యాల ఉదయానంద మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి క్యాన్సర్ విభాగంలో క్యాన్సర్ శస్త్ర చికిత్సా నిపుణులుగా పనిచేస్తున్న ప్రముఖ క్యాన్సర్ సర్జన్ డాక్టర్ వై నాగ సుదర్శన్ రెడ్డి, క్యాన్సర్ మెడికల్ స్పెషలిస్ట్ గా పని చేస్తున్న డాక్టర్ సుస్మిత లు , పట్టణ ప్రజలకు ఓపిడి సేవలు అందించాలని ఉద్దేశంతో పద్మావతి నగర్ మెయిన్ రోడ్డు లో మున్సిపల్ ఆఫీసు సమీపంలో, ఎమ్మెస్సార్ ఆసుపత్రి పక్కన సోమవారం "సుదర్శన్ సర్జికల్, క్యాన్సర్ కేర్ క్లినిక్ " ను ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రిలో క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు గా, లాప్రోస్కోపిక్ సర్జన్ గా పనిచేస్తున్న డాక్టర్ వై. నాగ సుదర్శన్ రెడ్డి, క్యాన్సర్ మెడికల్ స్పెషలిస్ట్ గా పని చేస్తున్న డాక్టర్ సుష్మిత నంద్యాల ప్రజలకు పట్టణంలోనే అందుబాటులో సేవలు అందించాలనే ఉద్దేశంతో క్లినిక్ ప్రారంభించడం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. క్లినిక్ లో ప్రాథమిక దశలో క్యాన్సర్ లక్షణాలు గమనించడానికి ఆస్కారం ఏర్పడుతుందని తద్వారా ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రిలో వారికి అవసరమైన క్యాన్సర్ చికిత్సలు అందించడానికి ఈ క్లినిక్ దోహదపడుతుందన్నారు. డాక్టర్ నాగ సుదర్శన రెడ్డి మాట్లాడుతూ క్యాన్సర్ ను ప్రాథమిక దశలో గుర్తిస్తే,శస్త్ర చికిత్సల ద్వారా, రేడియేషన్ థెరపీ, మెడికల్ థెరపీ చికిత్సలు ఏది అవసరమైతే అది అందివ్వడం ద్వారా క్యాన్సర్ బారి నుండి తప్పించుకోవడానికి ఆస్కారం ఉంటుందన్నారు. క్యాన్సర్ చికిత్సలు రాష్ట్ర ప్రభుత్వ డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలో పేదలకు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉదయానందా ఆసుపత్రి డైరెక్టర్ లు పరమేశ్వర రెడ్డి, రామకృష్ణారెడ్డి,నంద్యాల వైద్యులు పాల్గొని డాక్టర్ నాగ సుదర్శన రెడ్డి డాక్టర్ సుష్మితులను అభినందించారు.

# ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను మర్యాదపూర్వకంగా కలిసిన పట్టణ సీఐ నాగరాజారావు



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 20 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణానికి నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన జి .నాగరాజా రావు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను సోమవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి పుష్పగుచ్చాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ జి . నాగరాజారావు కు అభినందనలు తెలిపారు.

# ఏలూరు రైతు సంపద సహజ మరియు సేంద్రీయ ఆహార ఉత్పత్తులు రెండు రోజులు మెగా మేళా అందరి సహకారంతో విజయవంతం అయ్యింది.

## ఇదే స్ఫూర్తితో జరగబోయే కార్యక్రమాలకు విజయవంతం చేసి, ఏలూరు జిల్లాను ఆదర్శంగా నిలుపుదాము.

## జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...



**ఏలూరుబ్యూరో చీఫ్ , ఏప్రియల్ 20నంది పత్రిక** : జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం ఏలూరులో ఈ నెల 18,19 తేదీలలో రెండు రోజులు నిర్వహించిన ఏలూరు రైతు సంపద సహజ మరియు సేంద్రీయ ఆహార ఉత్పత్తులు మెగా మేళా అందరి సహకారంతో విజయవంతం అయ్యిందని, ఇదే స్ఫూర్తితో జరగబోయే కార్యక్రమాలకు విజయవంతం చేసి, ఏలూరు జిల్లాను ఆదర్శంగా నిలుపుదామని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే మొదటగా సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు మెగా మేళా విశేషంగా మంచి స్పందన వచ్చిందని, ఆరు గాలం శ్రమించిన ఆర్గానిక్ రైతులకు ఇది తొలి విజయం అని అన్నారు. ఈ రెండు రోజు కార్యక్రమంలో 80 రైతులు పాల్గొని, 180 రకాలు ఆహార ఉత్పత్తులను ప్రదర్శించి విక్రయించారని తెలిపారు. ఈ మెగా మేళాలో సుమారు 3,400 మంది ప్రజలు సందర్శించి, రెండు రోజులలో రూ 11 లక్షలు వరకు విక్రయాలు జరిగాయని తెలిపారు.రెండు రోజులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో విశేష కృషి చేసిన వ్యవసాయ శాఖ జెడి యస్.కె.హమీబ్ భాషా, ఏపి యంఐపి పిడి డా.యస్. రామ్మోహన్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.షాజా నాయక్, డిఆర్డిఏ పిడి టి.వి. విజయలక్ష్మీ, మెప్మా పిడి యం.రాజబాబు లను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి యల్.దేవకీదేవి, ఇంచార్జి ఆర్డీవో ఐ.కిషోర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.భాస్కర్, వివిధ శాఖలు అధికారులు పాల్గొన్నారు..

## "కేర సురక్ష ఇన్సూరెన్స్ పథకం 2026-27 కొబ్బరి కార్మికుల సామాజిక భద్రత" గోడపత్రికలు, కరపత్రాలను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆవిష్కరించారు ...



**ఏలూరుబ్యూరో చీఫ్ , ఏప్రియల్ 20నంది పత్రిక** : జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం కొబ్బరి అభివృద్ధి బోర్డు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్త సహకారంతో "కేర సురక్ష ఇన్సూరెన్స్ పథకం 2026-27 కొబ్బరి కార్మికుల సామాజిక భద్రత" గోడపత్రికలు, కరపత్రాలను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ కొబ్బరి కార్మికులు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని, కొబ్బరి కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కేర సురక్ష ఇన్సూరెన్స్ పథకం ద్వారా కొబ్బరి కార్మికులకు అతి తక్కువ ప్రీమియంతో రూ 7 లక్షలు ప్రమాద భీమా రక్షణ కల్పించబడుతుందని, అర్హులైన ప్రతి కార్మికులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకం ద్వారా ప్రమాదాలు సమయంలో ఆర్థిక భద్రత లభిస్తుందని, కార్మికులు కుటుంబాలకు కూడా ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం చేపట్టి, ప్రతి అర్హులైన కార్మికునికి ఈ పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పథకం వర్తించే పనులు కొబ్బరి చెట్లు ఎక్కేవారు, నీరా తీసేవారు, కొబ్బరికాయలు దింపు తీసేవారు, హైబ్రిడైజేషన్ పనులు, కొబ్బరి కార్మికులు, కొబ్బరి పీచు తీయుట మరియు వలుచుట వారు అర్హులని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి యల్.దేవకీదేవి, ఇంచార్జి ఆర్డీవో ఐ.కిషోర్, జిల్లా వ్యవసాయ శాఖ జెడి యస్.కె.హమీబ్ భాషా, ఏపి యంఐపి పిడి డా.యస్. రామ్మోహన్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.షాజానాయక్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారిగా బి.సుబ్బారావు.





**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 20నంది పత్రిక** జిల్లా కలెక్టరేట్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిని నూతనంగా విధుల్లో జాయిన్ అయిన జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారిగా బి.సుబ్బారావు సోమవారం మర్యాద పూర్వకంగా కలుసుకుని మొక్కలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందిస్తూ అక్రమ మద్యం రవాణా అరికట్టడానికి గట్టిగా కృషి చేయాలని, మద్యం షాపులు నిర్వహణను నిబంధనల మేరకు నిర్వహించేలా చూడాలని ఆదేశించారు.

# ప్రతిష్టాత్మకమైన రెడ్ క్రాస్ గవర్నర్ అవార్డుకు ఎంపికైన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

## అభినందనలు తెలిపిన పశ్చిమ గోదావరి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు మరియు జిల్లా అధికారులు



**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 20నంది పత్రిక** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి సత్కరించారు. అనంతరం వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు కూడా పుష్పాలు అందజేసి కలెక్టర్‌ను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, పశ్చిమ గోదావరి జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అమలు చేస్తున్న విస్తృత మానవతా కార్యక్రమాలు, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, రక్తదాన శిబిరాలు, ఆరోగ్య సేవలు మరియు ఇతర సేవా కార్యక్రమాలకు నిధుల సమీకరణలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా మే 8, 2026న విజయవాడలోని లోక్ భవన్ దర్బార్ హాల్‌లో నిర్వహించబడే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో, 20252026 సంవత్సరానికి గాను ఈ గవర్నర్ అవార్డును జిల్లా కలెక్టర్ అందుకోనున్నారు. ఈ అవార్డు ఆమె సేవా భావానికి, నాయకత్వానికి ప్రతీకగా నిలుస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, పశ్చిమ గోదావరి జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డా. ఎం.ఎస్.వి.ఎస్. భద్రిరాజు మరియు వారి బృందం సమన్వయంతో చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. వరుసగా రెండో సంవత్సరం వ్యక్తిగతంగా ఈ అవార్డు అందుకోవడం, అలాగే 2022 సంవత్సరం నుండి వరుసగా నాలుగోసారి జిల్లాకు ఈ గౌరవం దక్కడం గర్వకారణమని అన్నారు. ఇది జిల్లాలో కొనసాగుతున్న మానవతా సేవలకు వచ్చిన గుర్తింపని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డా.ఎం.ఎస్.వి.ఎస్. భద్రిరాజు, జిల్లా రెడ్ క్రాస్ కమిటీ వైస్ చైర్మన్ వబిలిసెట్టి కనకరాజు, ట్రెజరర్ కె.బి.తిరుపతి రాజు, సభ్యులు జి. కృష్ణారావు, కె.ఆర్.ఎస్. రాజు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు .



# తాగునీటి సరఫరా సమస్యపై అధికారులు స్పందన



**మహానంది ఏప్రిల్ 20 (నంది పత్రిక):-** మహానంది మండలం అబ్బీపురం గ్రామంలో తాగునీటి సరఫరాపై అధికారులు స్పందించారు. గత నాలుగు రోజుల నుంచి తాగునీరు సరఫరా లేదని ప్రజలు సోమవారం అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లారు.ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ పవన్ కుమార్, గ్రామ ప్రత్యేక అధికారి, డిప్యూటీ ఎంపీడీవో సంజీవ కుమార్ వెంటనే స్పందించి, మోటర్ రిపేరు చేయించి నీటి సరఫరా అయ్యేలా చేశారు.దీంతో ప్రజల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ నేహా, టీడీపీ నాయకుడు హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అహోబిలం నుండి తిరుపతి వరకు లక్షహరి నామ సంకీర్తన యజ్ఞం.



**సిరివెళ్ల (నంది పత్రిక)** అహోబిలం నుండి తిరుపతి వరకు లక్ష హరినామ సంకీర్తన యజ్ఞం కొనసాగుతున్న సందర్భంగా ఆళ్లగడ్డ టౌన్ కు చేరుకున్న ఇస్కాన్ పాదయాత్ర బృందం ఈ యొక్క కార్యక్రమం శ్రీశ్రీ ఆచార్య ప్రభుజి ఆధ్వర్యంలో హరినామ సంకీర్తన యజ్ఞం కొనసాగుతుందని తెలిపారు. అదేవిధంగా పాదయాత్రలో భాగంగా శ్రీకృష్ణ పరమాత్మ యొక్క గ్రంధాలు మరియు ప్రసాద వితరణ కార్యక్రమాలు మరియు సంకీర్తనలు నిర్వహించుకుంటూ వెళ్తున్నామని ఇస్కాన్ బృందం తెలిపారు.

# ఈనెల21న నంద్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట పి ఆర్ టి యు ఆధ్వర్యంలో ధర్నా రాష్ట్ర ఉపాధ్యక్షులు వైవి రమణయ్య



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 20 నంది పత్రిక** ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పి ఆర్ టి యు నిరంతరము పోరాటం చేస్తుందని పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవి రమణయ్య తెలిపారు ఉపాధ్యాయుల డిమాండ్లు ప్రభుత్వం నెరవేర్చాలని ఉమ్మడి సర్వీస్ రూల్స్ రూపకల్పన చేయాలి పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయాలని 30% మధ్యంతర భృతి కల్పించాలని సిపిఎస్ విధానం రద్దు చేసి అందరికీ పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలని కోరుతూ రేపు21 మంగళవారం నాడు నంద్యాల జిల్లాకలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవి రమణయ్య కోరారు

# అమ్మవారికి నూతన మౌక్తిక కవచములు సమర్పణ





**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 20 . (నంది పత్రిక ):** నంద్యాల కోదండ రామాలయం లో పిడతల చంద్రశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు శ్రీ భగవత్ సేవా సమాజ్ ప్రాంగణంలో వెలసిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారికి, మరియూ శ్రీ విశాలాక్షి అమ్మవారికి నూతన మౌక్తిక కవచములు సమర్పించారు..ఈ సందర్భంగా శాస్త్రోక్తంగా పంచామృత అభిషేకం మరియూ నూతన కవచములకు విశేష పూజలు గావించి అలంకరించడం జరిగింది.

# పి జి ఆర్ ఎస్ అర్జీదారులకు శ్రీ సుభాశిష్ చక్రవర్తి ఫౌండేషన్ ద్వారా ఉచిత మినీ వ్యాన్ సౌకర్యం ఏర్పాటు

## అర్జీదారులు ఉచిత వ్యాన్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 20నంది పత్రిక** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించబడే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీ.జి.ఆర్.ఎస్) కు హాజరయ్యే అర్జీదారుల సౌకర్యార్థం, శ్రీ సుభాశిష్ చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మిని వ్యాన్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సోమవారం భీమవరం పాత బస్టాండ్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రతి సోమవారం తమ సమస్యలను విన్నవించడానికి పెద్ద సంఖ్యలో ప్రజలు కలెక్టరేట్‌కు వస్తున్నారని తెలిపారు. అర్జీదారులు సులువుగా కలెక్టరేట్ కు చేరుకునేలా, వారికి సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కల్పించేందుకు ఈ ఉచిత మినీ వ్యాన్ సేవను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ మినీ వ్యాన్ ప్రతి సోమవారం ఉదయం భీమవరం పాత బస్టాండ్ నుండి ప్రారంభమై, కొత్త బస్టాండ్ మీదుగా జిల్లా కలెక్టరేట్‌కు చేరుకుంటుంది. అదే విధంగా, మధ్యాహ్నం సమయంలో కలెక్టరేట్ నుండి తిరిగి ప్రయాణ సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుందని తెలిపారు. అర్జీదారులు ఈ ఉచిత బస్సు సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజా సేవకు ముందుకొచ్చిన శ్రీ సుభాశిష్ చక్రవర్తి ఫౌండేషన్ భీమవరం యూనిట్ నిర్వాహకులు డిటీడీసీ బాబుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవ వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సుభాశిష్ చక్రవర్తి ఫౌండేషన్ భీమవరం యూనిట్ నిర్వాహకులు డిటీడీసీ బాబు, ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జి.గిరిధర్ కుమార్, లైన్స్ ఇంటర్నేషనల్ ఏరియా లీడర్ డాక్టర్ సి.హెచ్. కృష్ణంరాజు, ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ వై.సురేష్, ప్రముఖ సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు, ఫౌండేషన్ సభ్యులు మరియు ఇతరులు పాల్గొన్నారు.




# ఫ్యాక్టరీలు, వేసవి అగ్ని ప్రమాదాల పట్ల యాజమాన్యాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 20నంది పత్రిక** జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమం సోమవారం భీమవరం విష్ణు కాలేజీ మినీ ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల తమిళనాడులో జరిగిన అగ్ని ప్రమాదంలో 22 మంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనను ప్రస్తావిస్తూ, ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేందుకు యాజమాన్యాలు మరియు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఫైర్ క్రాకర్స్ తయారీలో అధిక విస్ఫోటన సామర్థ్యం గల రసాయనాల వినియోగం పెరగడం వల్ల ప్రమాదాల తీవ్రత పెరుగుతోందని తెలిపారు. దీని కారణంగా సాధారణ కుటుంబాలు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే హైదరాబాద్‌లోని ఫార్మాసిటికల్ ఫ్యాక్టరీలో జరిగిన అగ్ని ప్రమాదం, కోవిడ్ కాలంలో విజయవాడ హోటల్ లో సంభవించిన ప్రమాదాలను ఉదాహరణగా చూపిస్తూ, ప్రతి సంఘటన నుండి పాఠాలు నేర్చుకుని భద్రతా చర్యలను కచ్చితంగా అమలు చేయాలని అన్నారు. గత వారం రోజులుగా అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా అవగాహన పొందిన వారు, ఇతరులకు కూడా భద్రతపై సమాచారం పంచాలని కోరారు. ముఖ్యంగా వేసవి కాలంలో అగ్ని ప్రమాదాల అవకాశాలు అధికంగా ఉండే నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఫ్యాక్టరీ యాజమాన్యాలు నిబంధనల మేరకు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ, ముందస్తు చర్యలు తీసుకోవడం తప్పనిసరి అని ఆదేశించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో మొత్తం 437 అగ్ని ప్రమాదాలు నమోదయ్యాయని కలెక్టర్ తెలిపారు. వాటిలో 338 స్వల్ప, 22 మధ్యస్థ, 2 తీవ్రమైన ప్రమాదాలు ఉన్నట్లు వివరించారు. ఈ ప్రమాదాల వల్ల సుమారు రూ.18 కోట్లకు పైగా ఆస్తి నష్టం జరిగినప్పటికీ, అగ్నిమాపక శాఖ సమయోచితంగా స్పందించడం వల్ల రూ.120 కోట్లకు పైగా విలువైన ఆస్తులను రక్షించగలిగినట్లు చెప్పారు. అదేవిధంగా పరిశ్రమలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలలో పనిచేస్తున్న సుమారు 600 మందికి అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవలసిన ప్రాథమిక భద్రతా చర్యలపై శిక్షణ అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాల నివారణలో ఉత్తమ సేఫ్టీ ప్రమాణాలు పాటిస్తున్న సంస్థలను కలెక్టర్ సత్కరించారు. ఫ్యాక్టరీల విభాగంలో తణుకు ఆంధ్ర షుగర్స్ లిమిటెడ్, పాలకోడేరు ఆనంద ఎంటర్ప్రైజెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఏలూరుపాడు సుమిత్ నారాయణ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు ఎంపికయ్యాయి. హాస్పిటల్స్ విభాగంలో భీమవరం హాస్పిటల్, తణుకు నిమ్మగడ్డ హాస్పిటల్, తాడేపల్లిగూడెం జి.ఆర్.రెడ్డి ఐ హాస్పిటల్ గుర్తింపు పొందాయి. పాఠశాలల విభాగంలో భీమవరం విష్ణు స్కూల్, పాలకొల్లు జిన్నూరు క్యాంపస్ భారతీయ విద్యాభవన్ గ్రీన్ ఫీల్డ్ స్కూల్, ప్రత్తిపాడు సరస్వతి విద్యాలయం ఎంపికయ్యాయి. అలాగే వ్యాసరచన పోటీల్లో భీమవరం విష్ణు స్కూల్ 9వ తరగతి విద్యార్థి బచ్చన గౌతం, భీమవరం గవర్నమెంట్ బీసీ గర్ల్స్ హాస్టల్ 9వ తరగతి విద్యార్థిని బి.స్వాతి ప్రియా, భీమవరం భార్దోలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ తొమ్మిదో తరగతి విద్యార్థిని కే.భార్గవి, డ్రాయింగ్ పోటీలలో భీమవరం బీసీ గర్ల్స్ హాస్టల్ 9వ తరగతి



విద్యార్థిని జి.ఎరీష రాణి, భీమవరం భార్దోలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ 9వ తరగతి విద్యార్థిని జి. ప్రీతిక, భీమవరం బీసీ గవర్నమెంట్ గర్ల్స్ హాస్టల్ తొమ్మిదో తరగతి విద్యార్థిని డి.సారికలను ఎంపిక చేసి మెమొంటోలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, సహాయ అగ్నిమాపక శాఖ అధికారి కె. శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ స్వాతి, వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, వివిధ ఫ్యాక్టరీలు, స్కూల్స్ యాజమాన్యాలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి ... నాణ్యమైన సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 20నంది పత్రిక** ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత బాధ్యతతో వ్యవహరించి, పిజిఆర్ఎస్ మరియు రెవెన్యూ క్లినిక్‌లలో అందిన అర్జీలను నిర్ణీత గడువులోపు నాణ్యమైన విధంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. సోమవారం భీమవరం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా స్వర్ణగ్రామం స్వర్ణ వార్డు అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పీడీ డా.కె.సి.హెచ్.అప్పారావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి ఎన్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, ఈరోజు పిజిఆర్ఎస్‌లో 133 అర్జీలు, రెవెన్యూ క్లినిక్‌లో 32 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, అధికారులు అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ చూపించి, అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని సూచించారు. అధికారులు లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా నాణ్యతతో పరిష్కారాలు ఉండాలని, ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, ఆక్రమణలు వంటి సామాజిక అవసరాలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. రోడ్ల మంజూరు సంబంధిత అర్జీలకు, సంబంధిత ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపిన విషయాన్ని ఫిర్యాదుదారులకు ఎండార్స్‌మెంట్ ద్వారా తెలియజేయాలని సూచించారు. అలాగే వేస్ట్ వాటర్ అవుట్‌లెట్స్, అనధికార ఫిష్ ట్యాంక్స్‌పై వచ్చిన ఫిర్యాదులను రెవెన్యూ, మత్స్యశాఖ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు సమన్వయంతో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. భూమి ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, ముందుగా నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారం ఆక్రమణలు తొలగించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. త్రాగునీటి సరఫరా సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను గ్రామ, మండల, మున్సిపల్ స్థాయిలో సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించి, చేపట్టిన చర్యలను ఫిర్యాదుదారులకు తెలియజేయాలని ఆదేశించారు. పాలకొల్లు పట్టణానికి చెందిన బాల వెంకట సత్య నాగరాజు, 2017లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మంజూరైన గృహాన్ని తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయించాలని కోరారు. లి ఆకివీడు మండలం ధర్మపురం గ్రామానికి చెందిన భూరగ అనసూయ, తన భర్త మరణంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున వితంతు పింఛను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తాడేపల్లిగూడెం మండలం దండగర్రకు చెందిన తోట శంకర్రావు, అన్నదాత సుఖీభవ పథకం సాయం గత రెండు సంవత్సరాలుగా అందడం లేదని ఫిర్యాదు చేశారు. యలమంచిలి ప్రాంతానికి చెందిన తోట సూర్యనారాయణ, విద్యుత్ షాక్ వల్ల రెండు చేతులు కోల్పోయిన నేపథ్యంలో జీవనాధారం కోసం పింఛను మంజూరు చేయాలని కోరారు. యలమంచిలి మండలం ఇలపకుర్రు గ్రామానికి చెందిన బోళ్ల అచ్చమ్మ, 50 ఏళ్లుగా సాగు చేస్తున్న భూమికి హక్కు పత్రాలు లేవని, ఆ భూమిని ఆన్లైన్‌లో నమోదు చేయాలని అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు..



# సాప్ లీగ్2026 వాటర్ స్పోర్ట్స్‌లో రాష్ట్ర స్థాయి విజేతలైన విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 20నంది పత్రిక** సాప్ లీగ్2026 వాటర్ స్పోర్ట్స్ పోటీలలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన భీమవరం విష్ణు స్కూల్ విద్యార్థులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అభినందించారు. ఏప్రిల్ 11, 12 తేదీలలో విజయవాడలోని కృష్ణానది పున్నమి ఘాట్ వద్ద నిర్వహించిన కయాకింగ్, కెనోయింగ్, డ్రాగన్ బోట్ విభాగాల పోటీలలో భీమవరం విష్ణు స్కూల్‌కు చెందిన పి.దేవాన్ష్, కె.సిరిల్ వర్మ, కే.కనిష్క రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచి మెడల్స్, ప్రశంసా పత్రాలను సాధించి జిల్లాకు గౌరవం తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో సోమవారం భీమవరం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ చదలవాడ నాగరాణి విద్యార్థులను అభినందిస్తూ, వారి కృషి, పట్టుదల ప్రశంసనీయం అన్నారు. క్రీడల్లో విజయం సాధించడం ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను రాష్ట్రస్థాయిలో చాటుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థులకు సూచిస్తూ, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులను ప్రోత్సహించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కోచ్‌ల పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా స్పోర్ట్స్ అధికారి ఎన్.మోహన్ దాస్, కోచ్ కే.తిరుపతి, డీఈవో ఇ.నారాయణ, సమగ్ర శిక్ష ఎపిసి పి శ్యాం సుందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వరి కోతల సమయంలో వర్షాల బారిన పడకుండా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

## జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 20నంది పత్రిక** వరి కోతలు కొనసాగుతున్న అన్ని మండలాల్లో వర్షాల ప్రభావం వల్ల రైతులు నష్టపోకుండా, ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం భీమవరం కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రబీ సీజన్ ధాన్యం సేకరణ, వాహనాల రిజిస్ట్రేషన్, గోని సంచుల లభ్యత, క్షేత్రస్థాయి సమస్యలపై జిల్లా పౌరసరఫరాల శాఖ, తహసిల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులతో మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వరి కోతలు పూర్తయిన వెంటనే నిబంధనల ప్రకారం రైతుల నుండి ధాన్యం కొనుగోలును ఆలస్యం చేయకుండా కొనసాగించాలని సూచించారు. గత వారం రోజులలో సాధించిన పురోగతిని మండలాల వారీగా సమీక్షిస్తూ, నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. ప్రతి ఆర్ఎస్‌కే (రైతు సేవా కేంద్రం)లో కనీసం 50 శాతం మేరకు రైస్ మిల్లర్ల నుండి గన్నీ బ్యాగులను సేకరించి నిల్వ ఉంచాలని, వాటి నాణ్యతను కూడా ఖచ్చితంగా పరిశీలించాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో మధ్యదళారుల ప్రమేయం ఉండకూడదని స్పష్టం చేశారు. జిల్లాలో ధాన్యం రవాణాకు సంబంధించి 3,500 వాహనాలు రిజిస్ట్రేషన్ కావాల్సి ఉండగా, ఇప్పటివరకు సుమారు 2,000 వాహనాలే రిజిస్ట్రేషన్ పూర్తయినట్లు తెలిపారు. మిగిలిన వాహనాల రిజిస్ట్రేషన్‌ను తక్షణమే పూర్తి చేయాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. ధాన్యం తరలింపులో రైతులు ఎదుర్కొనే సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి పరిష్కరించాలని, అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నర్సాపురం ఆర్డీవో దాసిరాజు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, సివిల్ సప్లయ్స్ జిల్లా మేనేజర్ ఎండి ఇబ్రహీం, జిల్లా సహకార శాఖ అధికారి ఎస్.మురళీకృష్ణ, జిల్లాలోని తహసిల్దార్లు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలనలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు ఉన్న నాయకుడు ఏపి సిఎం చంద్రబాబు నాయుడు.

## కేసముద్రం మండలాధ్యక్షుడు ఏషబోయిన ఎల్లయ్య



**కేసముద్రం, ఏప్రిల్ 20(నంది పత్రిక):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయాధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 79 వ పుట్టినరోజు వేడుకలు కేసముద్రం మండల టిడిపి అధ్యక్షుడు ఏషబోయిన ఎల్లయ్య అధ్యక్షతన మండలంలోని మహమూద్ పట్నం అంగన్వాడి కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా మహమ్మద్ పట్నం అంగన్వాడి కేంద్రంలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, అంగన్వాడి విద్యార్థులకు మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా కేసముద్రం మండల టిడిపి అధ్యక్షుడు ఏషబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ పరిపాలన దక్షతలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పొందిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు గొప్ప పరిపాలనా దక్షుడని, దూరదృష్టి కలిగిన నాయకుడిగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని జన హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల టిడిపి అధ్యక్షుడు గుజ్జునూరి వెంకన్న, ఇనుగుర్తి గ్రామ టిడిపి అధ్యక్షుడు గంజి రవీందర్ రెడ్డి, కేసముద్రం, ఇనుగుర్తి మండల టిడిపి ప్రధాన కార్యదర్శులు గుగులోత్ లక్ష్మణ్, జీనుగుల పుల్లయ్య, కేసముద్రం టిడిపి మండల సీనియర్ నాయకులు ఎస్.కె భాషుమియా, గుడెల్లి ముత్తయ్య, అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఎస్కే సలీమా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ...



**కర్నూలు నంది పత్రిక బ్యూరో.......** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 115 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...** 1) భూ వివాదంలో న్యాయం చేయాలని కర్నూలు, మేడం కాంపౌండ్ కు చెందిన ఏశీజెంటి రామలక్ష్మమ్మ ఫిర్యాదు చేశారు.

2) కర్నూల్ కంట్రోల్ రూమ్ దగ్గర మున్సిపల్ హై స్కూల్ వెనకవైపు ఉన్న ఏపీజే అబ్దుల్ కలాం స్కూల్లో ఎంట్రెన్స్ ఎగ్జామ్ నిర్వహించడం లేదని, ఎంట్రెన్స్ ఎగ్జామ్ నిర్వహించి ఆరవ తరగతికి ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులను తీసుకోవాలని కర్నూలు సంతోష్ నగర్ చెందిన జయ సంగీత ఫిర్యాదు చేశారు.3) భార్య తరపున బంధువుల నుండి నాకు వేధింపులు, ఇబ్బందులు చిత్రహింసలు ఉన్నాయని నాకు, నా పిల్లలకు రక్షణ కల్పించాలని పాణ్యం కు చెందిన బాలనాయక్ ఫిర్యాదు చేశారు.4) నా కుమారునికి సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పి స్తామని చెప్పి కర్నూల్ కు చెందిన కస్తూరి సుదర్శన్ రూ . 10 లక్షల 30 వేలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు , రంగరాజు వీధి కి చెందిన ప్రభావతి బాయి ఫిర్యాదు చేశారు.5) ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టా భూమి ని ఆక్రమించుకొని ఇల్లు కడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని క్రిష్ణగిరి మండలం, ఆలంకొండ గ్రామానికి చెందిన మునెమ్మ ఫిర్యాదు చేశారు. 6) ఎమ్మిగనూరుకు చెందిన అనిల్ కృష్ణ ప్లాట్ ఇప్పిస్తానని, రూ.5 లక్షలు అప్పు ఇస్తానని నమ్మించాడు. ముందుగానే రూ.50 వేలు వడ్డీ తీసుకుని మోసం చేసి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని న్యాయం చేయాలని కర్నూలు వన్‌టౌన్‌కు చెందిన ఆర్. విజయలక్ష్మి ఫిర్యాదు చేశారు. 7) పంచలింగాల వద్ద బైక్ పై వెళుతుంటే వెనక నుండి వచ్చి కారు తో ఢీ కొట్టి వెళ్లిపోయాడు. ఆ రోడ్డు ప్రమాదంలో 4 సంవత్సరాల కుమారుడు మృతి చెందాడు. ఆ వాహనం ను ట్రేస్ చేసి న్యాయం చేయాలని గద్వాల జిల్లా, ఐజ మండలంకు చెందిన హరికృష్ణ ఫిర్యాదు చేశారు.

# ఏప్రిల్ 24, 25 తేదీల్లో నిర్వహించే ప్రవేశ పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 20నంది పత్రిక** ఏప్రిల్ 24 మరియు 25 తేదీల్లో నిర్వహించనున్న ఏపీఆర్ఎస్ క్యాట్2026, ఏపీఆర్జేసీ/డిసీ సెట్2026 మరియు పోలిసెట్2026 పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పగడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. భీమవరం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విద్యాశాఖ, పాలిటెక్నిక్ కళాశాల అధికారులకు, సంబంధిత శాఖల అధికారులకు తగిన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా యుద్ధ ప్రాతిపదికన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.ఏప్రిల్ 24న ఏపీఆర్ఎస్ క్యాట్ - 2026 పరీక్ష ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు భీమవరం భాష్యం హైస్కూల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షకు 42 మంది మాత్రమే హాజరవుతారని తెలిపారు. అలాగే ఏపీఆర్జేసీ/డిసీ సెట్ -2026 పరీక్ష మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ పరీక్షకు 658 మంది విద్యార్థులు భీమవరంలోని భాష్యం హై స్కూల్, పిఎస్ఎమ్ గర్ల్స్ హై స్కూల్, ఎస్ సి హెచ్ బిఆర్ఎం హైస్కూల్ నందు ఏర్పాటుచేసిన సెంటర్లలో పరీక్షలకు హాజరుకానున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే ఏప్రిల్ 25న పోలిసెట్ -2026 పరీక్షలను ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని, పరీక్షలు నిర్వహణకు తాడేపల్లిగూడెంలో 04, తణుకులో 10, భీమవరంలో 08, నర్సాపురంలో 04 మొత్తం 26 సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పరీక్షలు వ్రాయుటకు 8,615 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. 24, 25 తేదీల్లో నిర్వహించే పరీక్షలకు ఏ విధమైన లోటుపాట్లు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలన్నారు. బందోబస్తు ఏర్పాటు, మెడికల్ క్యాంప్స్, త్రాగునీరు, శానిటేషన్ ఏర్పాట్లను పక్కాగా చేయాలని ఆదేశించారు. పరీక్షల సమయాలలో ఆర్టీసీ బస్సులు ఆయా రూట్లో నడపాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారుల ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుతో పాటు, జిరాక్స్ సెంటర్లను మూసీ ఉంచాలని సూచించారు. విద్యార్థులు పరీక్షల సమయానికి ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలుతో పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో తాడేపల్లిగూడెం పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ మరియు డిస్టిక్ కోఆర్డినేటర్ డి.ఫణీంద్ర ప్రసాద్, తణుకు, భీమవరం, నరసాపురం పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపల్స్ సిహెచ్ ప్రసాద్, కే.విజయ్ కుమార్, ఎం.సిహెచ్ రామన్న, డిఇఓ ఇ.నారాయణ, సమగ్ర శిక్ష ఏపీసి పి శ్యామ్ సుందర్, భీమవరం అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఏ.రాంబాబు, ఏపీఎస్ఆర్టీసీ ఆర్.ఎం ఎస్.గిరిధర్ కుమార్, భీమవరం వన్ టౌన్ సిఐ నాగరాజు, కలెక్టరేట్ ఏవో శేఖర్, మెడికల్, విద్యుత్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగణనపై రెండో విడత శిక్షణ తరగతులు

## నగరపాలక కమిషనర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ పి.విశ్వనాథ్

**కర్నూలు నంది పత్రిక....** భారతదేశ గణన - 2027 కార్యక్రమంలో భాగంగా నగరానికి సంబంధించి ఎంపికైన ఎన్యూమరేట్లు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, సూపర్వైజర్లకు మంగళవారం నుండి రెండో విడత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లునగరపాలక కమిషనర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ పి.విశ్వనాథ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందిరాగాంధీ మెమోరియల్ మున్సిపల్ స్కూల్, దామోదరం సంజీవయ్య మెమోరియల్ మున్సిపల్ స్కూల్, డాక్టర్ పి.జె. అబ్దుల్ కలాం మెమోరియల్ మున్సిపల్ స్కూల్‌లలో ఎన్యూమరేట్లు, సూపర్వైజర్లు, ఫీల్డ్ ట్రైనర్లకు ఇద్దరు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. ఈ నెల 15 నుండి 17 వరకు మొదటి విడత శిక్షణ జరిగిందని, మళ్ళీ ఇప్పుడు 21 నుండి 23 వరకు రెండో బ్యాచ్‌కు ప్రతిరోజూ ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.




# బనగానపల్లె అంటే బీసీ... బీసీ జనార్దన్ రెడ్డి అంటే అభివృద్ధి

### జరుగుతున్న అభివృద్ధిని చూసి అసంతృప్తి తో మాట్లాడుతున్నావ్

### మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి - బీసీ జనార్దన్ రెడ్డి కౌంటర్



**బనగానపల్లె ఏప్రిల్ 20 నంది పత్రిక** బనగానపల్లె అంటే బీసీ.. బీసీ జనార్దన్ రెడ్డి అంటే అభివృద్ధి ఇది చూసి నీవు ఓర్వలేక అసంతృప్తితో మాట్లాడుతున్నావని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. సోమవారము ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఆదివారం నీవు జరిపిన విలేకరుల సమావేశం లో నీవు మాట్లాడుతూ నేను కబ్జా దారున్నని, రోడ్ల నిర్మాణంలో నాణ్యత లేకుండా కమిషన్ల కోసం రోడ్లు వేయిస్తున్నానని ఆరోపణ చేసావు. నీవు బనగానపల్లె లో జరుగుచున్న అభివృద్ధి ని చూసి జీర్ణించుకోలేక అసంతృప్తి తో మాట్లాడుతున్నావ్ ఇది నీకు తగదు. నేను చేబుతున్నా బనగానపల్లెలో గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి జరుగుచున్నది. రూ.510 కోట్ల రూపాయలతో అండర్ డ్రైనేజీ వ్యవస్థ రూపుదిద్దుకుంటున్నది 2028 నాటికీ ఇది పూర్తి అయితే బనగానపల్లె ఒక ఆదర్శ పట్టణముగా మారుతుంది. బనగానపల్లె నియోజకవర్గంలో నాలుగు వైపులా ఆర్ అండ్ బి రోడ్లన్నీ బాగావుతున్నాయి ఇది నీవు తట్టుకోలేక పోతున్నావు అందుకే ఎదేదో మాట్లాడుతున్నావు అన్నారు.

**నేను జుర్రెరు వాగును ఆక్రమించానా?** ఇదిగో చూడు నేను కొన్నట్లు రెవెన్యూ అధికారులు ఇచ్చిన డాక్యుమెంట్. ఇందులో నేను 6మీటర్లు వదిలి వేసాను.కానీ నీవు అప్పటి తహసీల్దార్ అల్ఫ్రెడ్ ఇచ్చిన డాకుమెంట్ ను విలేకరుల ముందు చూయించారు. నేను నిన్ను గేట్ దాట లేవు అన్నానని నువు ఎదేదో అంటున్నావు నువ్వు ఎమ్మెల్యే గా ఉన్నపుడు నన్ను ఏమన్నావో ఒకసారి గుర్తుకు త్వరగా తెచ్చుకో నా బట్టలిప్పిస్తానని అన్నావు నీవు అన్నవాటి కంటే నేను ఎక్కువ మాట్లాడానా అని మాట్లాడారు. ఏది ఏమైనా అభివృద్ధి కి అందరు సహకరించాలని కోరారు. కార్యక్రమం లో టీడీపీ నాయకులు మహేశ్వరరెడ్డి,రాయలసీమ సలాం ఇతర నాయకులు పాల్గొన్నారు..

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com